RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 267 ఆదివారం 27 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ప్రజల మాటే మా పాలనకు బాట



- మహిళలను కోటీశ్వరులను చేయడమే అజెండా
- తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం
- అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం
- నిరుద్యోగులకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించా
- భారత్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించామని, దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చామని, మహిళలను కోటీశ్వరులను చేయడమే అజెండాగా పెట్టుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని హెచ్ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రజలు తమ ప్రభుత్వంపై చాలా ఆశలు పెట్టుకున్నారని, సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకెళుతుందని సీఎం చెప్పారు.దేశంలో అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రైతులకు సుమారు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని - మిగతా 2 లో

## సీతమ్మసాగర్‌కు కేంద్రం అనుమతిపై మంత్రి రియాక్షన్

- కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసింది
- ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్
- అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్
- ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగు



కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు.పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం - మిగతా 2 లో

## ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి



- ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి
- ప్రస్తుతం రాజకీయాల్లోకి కొత్తతరం రావాలి
- పాతతరం నాయకత్వం అంతరించి పోయింది
- హైదరాబాద్‌లో భారత్ సమ్మిత్ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన రాహుల్ గాంధీ
- రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని పిలుపు

గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందని తెలిపారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని రాహుల్ సూచించారు. దేశ సమస్యలు తెలుసుకునేందుకు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశానన్నారు. పాదయాత్ర మొదలుపెట్టక ముందు ఆలోచించాను.. మొదలుపెట్టాక వెనకడుగు వేయలేదని వివరించారు. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో - మిగతా 2 లో

## ఉగ్రదాడిపై దర్యాప్తును సిద్ధమే




- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్
- తీవ్ర ఒత్తిడిలో పాకిస్థాన్
- పహల్గాం దాడిపై తటస్థ విచారణకు సిద్ధం
- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడి
- ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ మేకపోతు గాంభీర్యం

## ఆగిపోయిన పాక్ అమ్మాయి, భారత్ అబ్బాయి పెళ్లి

- 4 ఏళ్ల క్రితం కుదుర్చుకున్న పెళ్లి సంబంధం
- ఉగ్రదాడి నేపథ్యంలో అర్ధాంతరంగా ఆగిపోయిన పెళ్లి
- ఈ ఏప్రిల్ 30న పెళ్లి జరగాల్సి ఉంది




### మత్స్యకారుల జీవనప్రమాణాల మెరుగుకు

## ప్రణాళిక రూపొందిస్తాం

- బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పాల్గొన్న సీఎం
- 1,29,178 కుటుంబాలకు రూ. 20,000ల చొప్పున రూ. 259 కోట్లు విడుదల
- 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకార భరోసా పథకం
- వేట విరామ భృతి రూ. 10,000ల నుంచి రూ. 20,000లకు పెంచిన సంగతితెలిసిందే



మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వారి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకార భరోసా పథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరామ సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.10,000ల నుంచి రూ.20,000లకు పెంచిన సంగతి తెలిసిందే.ఇందులో భాగంగా మొత్తం 1,29,178 కుటుంబాలకు రూ.20,000ల చొప్పున రూ.259 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో చంద్రబాబు జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చుర్ల - మిగతా 2 లో

### మే 6 వరకు


## సజ్జల శ్రీధర్‌రెడ్డికి రిమాండ్

- మద్యం కుంభకోణం కేసులో ఏ6 సజ్జల శ్రీధర్‌రెడ్డి అరెస్ట్
- విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచిన పోలీసులు
- ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున జే బ్రాండ్లు ఉత్పత్తి



మద్యం కుంభకోణంలో మరో కీలక వికెట్ పడింది. ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. ఈ కేసులో ప్రధాన కుట్రదారుల్లో ఒకరైన శ్రీధర్‌రెడ్డిని ఆరో నిందితుడిగా చేర్చిన సిట్ నేడు విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. వచ్చే నెల 6 వరకు కోర్టు రిమాండ్ విధించింది. సజ్జల శ్రీధర్ రెడ్డితో కలిపి లిక్కర్ కేసులో ఇప్పటివరకు అరెస్టుల సంఖ్య మూడుకు చేరింది.జగన్ హయాం నాటి వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణం కేసులో ఏ6గా ఉన్న ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో శుక్రవారం సాయంత్రం ఆయన్ను అదుపులోకి తీసుకుంది. 2019లో వైఎస్సార్సీపీ - మిగతా 2 లో

# ఆగిపోయిన పాక్ అమ్మాయి, భారత్ అబ్బాయి పెళ్లి



భారతదేశం, పాకిస్థాన్‌లు రాజకీయంగా విడిపోయినప్పటికీ, సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజల మధ్య ఇప్పటికీ బంధుత్వాలు, స్నేహ బంధాలు, వివాహ సంబంధాలు కొనసాగుతూనే ఉన్నాయి. కానీ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఓ భారత్ అబ్బాయి, పాక్ అమ్మాయి పెళ్లి అర్ధాంతరంగా ఆగిపోయింది. ఉగ్రవాదం భారత్-పాక్ సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజల జీవితాలపై చూపుతున్న ప్రత్యక్ష ప్రభావాన్ని ఇది కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది.

ఇంతకీ ఏం జరిగిందంటే?

పశ్చిమ రాజస్థాన్‌లోని బార్మార్‌కు చెందిన షైతాన్ సింగ్ 4 ఏళ్ల క్రితం పాకిస్థాన్‌లోని అమర్‌కోట్‌కు చెందిన కుటుంబంతో పెళ్లి సంబంధం కుదుర్చుకున్నారు. ఆ పెళ్లి ఈ ఏప్రిల్ 30న జరగాల్సి ఉంది. దీనితో ఇరు కుటుంబాలు పెళ్లి పనులు మొదలుపెట్టారు. ఏప్రిల్ 24న షైతాన్ సింగ్ పాకిస్థాన్‌కు వెళ్లడానికి అట్టారి-వాఘా సరిహద్దుకు వెళ్లారు. కానీ అక్కడి అధికారులు షైతాన్ సింగ్‌ను పాక్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీనితో ఆయన నిరాశగా వెనుతిరిగారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరువాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరగడమే ఇందుకు కారణం.

# ప్రజల మాటే మా పాలనకు బాట




సీఎం రేవంత్ గుర్తుచేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు.నిరుద్యోగులకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సీఎం రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్?లో ప్రస్తావించారు. దక్షిణ కొరియా, దావోస్?లో పర్యటించి పెట్టుబడులను ఆకర్షించామని, రాజీవ్ యువ వికాసం కార్యక్రమంతో యువతకు ఉపాధి కల్పించబోతున్నామని సీఎం రేవంత్ వివరించారు. పారిశ్రామికవేత్తలతో పోటీ పడేలా తెలంగాణ మహిళలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని, దేశానికే రోల్ మోడల్?గా నిలిచే కులగణన చేపట్టామని సీఎం తెలిపారు.

**భారత్ సమ్మిట్‌లో సీఎం రేవంత్ స్పీచ్ హైలైట్స్:**

పదేండ్లలో తెలంగాణ ప్రజల కల నెరవేరలేదు
ప్రజల ఇష్టం ప్రకారం మా ప్రభుత్వం నడుస్తోంది
రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం
ఇది ఇండియాలో అతిపెద్ద రుణమాఫీ
రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నాం
పంటలకు గిట్టుబాటు ధర ఇస్తున్నాం
సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తున్నాం
పదేండ్లల్లో నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసింది
మేము వచ్చాక ఏడాదిలోనే 57 వేల ఉద్యోగాలిచ్చాం
ఇటీవల పెట్టుబడులతో 2 లక్షల ఉద్యోగాలు సాధించాం
సెల్ఫ్ హెల్త్ గ్రూపులను బలోపేతం చేస్తున్నాం
కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నాం
మొదటి ఏడాదిలో రూ.22 వేల కోట్ల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం
ఫ్రీ బస్సు స్కీంకు రూ.500 వేల కోట్లు ఖర్చు చేశాం
రాజీవ్ ఆరోగ్య శ్రీ మా పథకాల్లో మరో అద్భుతమైన పథకం
పేదలకు కార్పొరేట్ వైద్యం కోసం రూ.10 లక్షలు ఇస్తున్నాం
అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం
రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సమస్య వింటున్నాం
దీని కోసం ప్రజావాణిని నిర్వహిస్తున్నాం
మేము ఇటీవలే ఎస్సీ వర్గీకరణ చేశాం
థర్డ్ జెండర్?ను పోలీస్ శాఖలో రిక్రూట్ చేసుకున్నాం
తలసరి ఆదాయంలో మేము టాప్?లో ఉన్నాం.

# రెస్క్యూ అపరేషన్‌కు తాత్కాలిక బ్రేక్



ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్‌ను శనివారం నిలిపి వేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఫిబ్రవరి 22న ప్రమాదం జరిగి ఎనిమిది మంది గల్లంతయ్యారు. ప్రమాదం జరిగిన నాటి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటి వరకు 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు శనివారం నుంచి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి ఆచూకీ కోసం ఆపరేషన్ కొనసాగించారు. అయితే ఇంత వరకు ఆరుగురి ఆచూకీ లభ్యం కాలేదు. టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు.

**సాంకేతిక కమిటీ నిర్ణయం :** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు

# మత్స్యకారుల జీవనప్రమాణాల మెరుగుకు ప్రణాళిక రూపొందిస్తాం



మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గం బుడగట్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. అంతకుముందు చంద్రబాబు బుడగట్లపాలెంలోని కొత్తమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం మత్స్యశాఖ స్టాళ్లు పరిశీలించిన ముఖ్యమంత్రి బుడగట్లపాలెంలో మత్స్యకారులతో మాట్లాడారు.స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాత్రివేళ మత్స్యకారులు సముద్రంలోకి వెళ్తున్నారని చెప్పారు. కొందరు బోట్ల ద్వారా జాలర్ల సగం ఆదాయం కాజేస్తున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే జాలర్ల దశదిశ మారిందన్నారు. మత్స్యకార గ్రామాలు ఒకే మాటపై ఉండి కట్టడిగా ఉంటారని వివరించారు. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చంద్రబాబు వెల్లడించారు."మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపేందుకు ఎన్డీయే మీ వెంటే ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. గతంలో తీసుకువచ్చిన రుణాలతో ఏం చేశారో లెక్కలు కూడా లేవు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా మీ సమస్యలు పరిష్కరిస్తాం. హైదరాబాద్ వెళ్లినా, ఢిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. ఆర్మీలో ఎక్కువగా పనిచేసేవారు శ్రీకాకుళం వారే ఉంటారు. 26 జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే."శ్రీకాకుళం జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవ లేదు. అన్ని వనరులు ఉన్నా ఈ జిల్లా వెనుకబడి ఉంది. నదులు, సముద్ర తీరం, గనులు, హైవేలు ఎక్కువున్నాయి. జిల్లాను బాగుచేసే వరకు మళ్లీ మళ్లీ వస్తా. మీకు అండగా ఉంటా. నేను కూడా బటన్ నొక్కవచ్చు. మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చా. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి.. ప్రజల ఆదాయం పెంచాలి. వారి జీవనప్రమాణాలను సర్కార్ మెరుగుపర్చాలి' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.గతంలో ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారని చంద్రబాబు గుర్తుచేశారు. రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం విమానాశ్రయం పూర్తికాబోతోందన్నారు. వారసత్వంగా వచ్చిన పనులే చేస్తూ పేదరికంలోనే బతకాలా అని అక్కడి వారిని ప్రశ్నించారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని చెప్పారు. 555 మత్స్యకార గ్రామాలున్నా మీ గ్రామానికే వచ్చానని అన్నారు. మీ గ్రామం దశదిశ మార్చాలని కష్టసుఖాలు అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు.రాష్ట్రానికి సందేశం ఇచ్చి అన్ని మత్స్యకార గ్రామాలను బాగు చేస్తాం. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం ఏపీ నుంచే ఉంటుంది. ఆంధ్రప్రదేశ్? నుంచి 32 శాతం మత్స్యసంపద ఎగుమతులు జరుగుతున్నాయి. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తప్ప మరో మార్గం లేదు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటాం. ఇప్పటికే ఆరు రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశాం. 'ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. స్థానిక ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకే వచ్చేలా చర్యలు. మత్స్యకారుల జీవనప్రమాణాల మెరుగుకు ప్రణాళిక రూపొందిస్తాం. రూ.1,990 కోట్లతో 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నాం. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. టీడీపీ సర్కార్ ఉండి ఉంటే రూ.7 లక్షల కోట్ల సంపద పెరిగి ఉండేది. విశాఖ ప్రజల తలసరి ఆదాయం ఏపీలోనే అగ్రస్థానంలో ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.ప్రజల తలసరి ఆదాయం పెరగాలని చంద్రబాబు వివరించారు. అందరూ సమానంగా ముందుకెళ్లాలని చెప్పారు. బుడగట్లపాలెంలో ఇళ్లు లేని 18 మందికి 6 నెలల్లో ఏర్పాటు చేస్తామనని హామీ ఇచ్చారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కూటమి ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి

మొదటిపేజీ తరువాయి



రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాదయాత్ర మొదలు పెట్టాక చాలా మంది నాతో కలిసి నడవటం మొదలు పెట్టారన్నారు. పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నానని, ఇప్పుడు వారి సమస్యలు వినటంలో నాయకులు విఫలమయ్యారని రాహుల్ గాంధీ వివరించారు. నిన్ననే భారత్ సమ్మిట్‌లో పాల్గొనాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని తెలిపారు. పాతతరం నాయకత్వం అంతరించిపోయిందని, రాజకీయాల్లోకి కొత్త తరం రావాలని పిలుపునిచ్చారు. కొత్త తరం భాషను రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలని రాహుల్ గాంధీ తెలిపారు."పాతతరం నాయకత్వం అంతరించి పోయింది. రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి. కొత్త తరం భాషను రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలి. కొత్త తరాన్ని ప్రోత్సహించాలి, యువ నేతలను తయారు చేయాలి. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు ఎంతో మారిపోయాయి. ఆధునిక, సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయింది." - రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత.గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రైతులకు సుమారు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని వివరించారు. రైతులకు 24 గంటలూ ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రైతుభరోసా కింద రైతులకు ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నామని, వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని వెల్లడించారు."పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు.. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసు. విద్య, వైద్యం, ఉద్యోగాల కల్పనే మా అత్యున్నత ప్రాధాన్యత. రైతులు, మహిళలు, యువతకు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు తెలంగాణ మహిళలు పోటీ ఇస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు చేశాం. మూసీ పునరుజ్జీవనానికి సంకల్పించాం. 30 వేల ఎకరాల్లో వరల్డ్ క్లాస్ సిటీ నిర్మించబోతున్నాం."

# మే 6 వరకు సజ్జల రిమాండ్

మొదటిపేజీ తరువాయి

అధికారం చేపట్టాక నూతన మద్యం విధానం ముసుగులో నెలనెలా రూ.50 నుంచి రూ.60 కోట్ల రూపాయల మేర ముడుపులు కొల్లగొట్టేందుకు జగన్ ముఠా నిర్వహించిన ప్రతిసమావేశంలో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. నంద్యాలలో ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌కు చెందిన డిస్టిలరీలో ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున జే బ్రాండ్లు ఉత్పత్తి చేయించారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు వాటికే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారు. మద్యం సరఫరా ఆర్డర్లను అడ్డుపెట్టుకుని ముడుపులు వసూలు చేయొచ్చనే ఆలోచన అందించటంలోనూ



శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్రగా సిట్ ఇప్పటికే గుర్తించింది.ముడుపుల 20 శాతానికి పెంపు: మద్యం కుంభకోణం కుట్రదారులంతా కలిసి ముడుపుల వసూళ్ల ప్రణాళిక సిద్ధం చేశాక సజ్జల శ్రీధర్‌రెడ్డే హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముడుపులు చెల్లించే కంపెనీలకే మద్యం సరఫరా ఆర్డర్లు ఇస్తామని కాదంటే తీవ్రంగా నష్టపోతారని బెదిరించారు. కొన్ని డిస్టిలరీల ప్రతినిధులు మూలధరపై 12 శాతం ముడుపులు చెల్లించేందుకు అంగీకరించారు. తర్వాత కొద్ది రోజులకే ముడుపుల మొత్తాన్ని 20 శాతానికి పెంచేశారు.సజ్జల శ్రీధర్‌రెడ్డికి చెందిన ఎస్?పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, సన్‌హెూక్ ల్యాబ్స్, డీకార్ట్ లాజిస్టిక్స్ మధ్య రూ.60 కోట్ల రూపాయల మేర డబ్బు రూటింగ్ జరిగింది. డీకార్ట్ లాజిస్టిక్స్ నుంచి ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి రూ.5 కోట్ల రూపాయలు జమవగా ఈ అనుమానాస్పద లావాదేవీల్లో శ్రీధర్‌రెడ్డి ప్రమేయముందని సిట్ గుర్తించింది. ఆయన్ని కస్టడీకి తీసుకుని కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల ప్రమేయం, ఇతర వివరాలను లోతుగా రాబట్టే అవకాశముంది.


# ఉగ్రదాడిపై దర్యాప్తును సిద్ధమే

మొదటిపేజీ తరువాయి

పహల్గాం దాడి తరువాత భారతదేశానికి ప్రపంచ దేశాల మద్దతు పెరుగుతోంది. దీనితో పాకిస్థాన్‌పై క్రమంగా ఒత్తిడి పెరుగుతోంది. దీనితో ఇప్పటి వరకు మౌనంగా ఉన్న పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ నోరు మెదిపారు. పహల్గాం దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అక్కడితో ఆగకుండా ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు.ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్, భారత్-పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. "జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ఓ విషాదకర ఘటన జరిగింది. దీంతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఈ ఉగ్రదాడిపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తునకు మేము సిద్ధంగా ఉన్నాం. శాంతికే మేము ప్రాధాన్యత ఇస్తాం" అని షరీఫ్ అన్నారు. ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్న విషయాన్ని దాచిపెట్టి, ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు.

చర్చల ద్వారానే పరిష్కారం!

ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కూడా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వం విషయంలో ఎన్నటికీ రాజీపడం. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ, 'ఇండియా ఇలా ఏకపక్షంగా



నిర్ణయం తీసుకోవడం తగదు. ఇలాంటి చర్యలతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. మేము చర్చల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాం" అంటూ భారత్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. ఇప్పటికే పలువురు పాక్ మంత్రులు భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కిన విషయం తెలిసిందే.

ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది ప్రాణాలను బలితీసుకుని నరమేధం సృష్టించారు. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' ఈ దాడులకు పాల్పడినట్లు ప్రకటించుకుంది. దీంతో సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు ఆంక్షలు విధించింది. పాక్ పౌరులు తక్షణమే భారత్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించింది. దీనితో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

# సీతమ్మసాగర్‌కు కేంద్రం అనుమతిపై మంత్రి రియాక్షన్

మొదటిపేజీ తరువాయి

జరుగుతోందన్నారు.ముంపు నష్టం ప్రొటెక్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు. తెలంగాణకు ఎక్కువ భాగం .ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై బీఆర్ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్‌లో విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు.ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు



రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# భారతీయులకు థాయ్‌లాండ్ గుడ్‌న్యూస్ పర్యాటకులకు మరికొద్దిరోజులు వీసా ఫ్రీ ఎంట్రీ



భారతీయ పర్యాటకులకు థాయ్‌లాండ్ శుభవార్త చెప్పింది. ఆ దేశంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాన్ని తీసుకున్నది. ప్రభుత్వం వీసా ఫ్రీ ఎంట్రీ గడువును పొడిగించింది. భారతీయులకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ పాలసీని నిరవధికంగా పొడిగించింది. గతంలో నవంబర్ 11 వరకు వీసా ఫ్రీ ఎంట్రీ గడువు ఇచ్చింది. ప్రస్తుతం మరో రెండునెలలు పొడిగించింది. దాంతో మరో రెండునెలల పాటు థాయ్‌లాండ్‌లోనే వీసా లేకుండా ఉండొచ్చు. టూరిజం అథారిటీ ఆఫ్ థాయ్‌లాండ్ జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం.. భారతీయ పౌరులు వీసా లేకుండా 60 రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉండవచ్చని పేర్కొంది. భారతీయ పౌరులు ఇంతకంటే ఎక్కువ సమయం ఉండాలనుకుంటే ఇమ్మిగ్రేషన్ కార్యాలయానికి వెళ్లి మరో 30 రోజుల గడువును పొడిగించు కోవచ్చని పేర్కొంది. ఇక థాయ్‌లాండ్‌లో ప్రముఖ బీచ్‌లు ఉన్నాయి. ఫై ఫై ఐలాండ్, ఫుకెట్, క్రాబీ, కోరల్ ఐలాండ్, పట్టాయా బీచ్‌లకు ప్రసిద్ధి. ఈ బీచ్‌లలో ఎంజాయ్ చేయొచ్చు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది పర్యాటకులు ఈ బీచ్‌లకు వస్తుంటారు. అదే సమయంలో సన్‌సెట్ సైతం అద్భుతంగా ఉంటుంది. థాయ్‌లాండ్ బీచ్‌లతో పాటు చారిత్రక ఆలయాలు సైతం ఉన్నాయి. వాస్తు నిర్మాణాలకు ప్రసిద్ధి చెందిన అనేక దేవాలయాలు ఉన్నాయి. ఇందులో పట్టాయాలో ఉన్న 'సెంచరీ ఆఫ్ ట్రూత్', 'అయుతయ', 'వైట్ టెంపుల్', 'ది గ్రాండ్ ప్లేస్' ఉన్నాయి.

# బాగా అతిగా ఆహారం తిన్నారా ఇలా చేస్తే సులభంగా జీర్ణమవుతుంది



పండుగలు లేదా ఇతర శుభ కార్యాల సమయంలో, బయట రెస్టారెంట్లలో తిన్నప్పుడు కాస్త ఆహారాన్ని ఎక్కువగానే తింటుంటారు. దీంతో పొట్ట చాలా హెవీ అవుతుంది. ఇది సహజమే అయితే ఇలా తిన్నప్పుడు తిన్న ఆహారం జీర్ణం అయ్యేందుకు కాస్త సమయం ఎక్కువగానే పడుతుంది. బాగా హెవీగా మీల్స్ చేసినప్పుడు ఆయాసం కూడా వస్తుంది. అయితే ఇలాంటి సందర్భాల్లో పలు చిట్కాలను పాటించడం వల్ల మీ జీర్ణశక్తిని పెంచుకోవచ్చు. దీంతో తిన్న ఆహారం త్వరగా, సులభంగా జీర్ణమవుతుంది.

### వాకింగ్ చేయాలి..

బాగా అతిగా ఆహారం తీసుకున్న తరువాత 10 నిమిషాలు గ్యాప్ ఇచ్చి నెమ్మదిగా కాసేపు వాకింగ్ చేయాలి. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం పోతుంది. గ్యాస్, అసిడిటీ రావు. అజీర్తి ఉండదు. ఆహారం త్వరగా జీర్ణం అయ్యేందుకు ఈ వాకింగ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని ఎప్పుడంటే అప్పుడు చేయవచ్చు. కానీ మరీ వేగంగా నడవకూడదు. ఒక మోస్తరు నడక చాలు. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

### గోరు వెచ్చని నీరు..

బాగా అతిగా భోజనం చేసిన అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అలాగే హెర్బల్ టీ లను కూడా తాగవచ్చు. ముఖ్యంగా అల్లం, పెప్పర్‌మింట్, కమోమిల్ వంటి హెర్బల్ టీలను సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. దీంతో గ్యాస్ కూడా ఉండదు. ఇక చాలా మంది అతిగా ఆహారం తినప్పుడు శీతల పానీయాలను సేవిస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. చల్లని పానీయాల వల్ల జీర్ణక్రియ మరింత ఆలస్యం అవుతుంది. దీంతో గ్యాస్ సమస్యలు వస్తాయి. కనుక అతిగా ఆహారం తింటే వేడి పానీయాలనే తాగాల్సి ఉంటుంది.

### మైండ్ రిలాక్స్..

ఎక్కువ ఆహారం తిన్నప్పుడు సహజంగానే మనం టెన్షన్‌కు గురవుతాం. దీని వల్ల కూడా జీర్ణక్రియపై ప్రభావం పడుతుంది. దీంతో గ్యాస్ వస్తుంది. అలాంటప్పుడు మైండ్‌ను రిలాక్స్‌డ్‌గా ఉంచుకోవాలి. ఒత్తిడి లేకుండా ధ్యానం చేయాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. ఫలితంగా జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. భోజనం చేసిన అనంతరం కొన్ని సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలి తినడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. సోంపు గింజలు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. అజీర్తి నుంచి బయట పడేలా చేస్తాయి. గ్యాస్‌ను తగ్గిస్తాయి. దీంతో జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### వెల్లకిలా పడుకోవడం..

అతిగా ఆహారం తిన్న తరువాత కొందరు ఆయాసం తట్టుకోలేక బెడ్‌పై వెల్లకిలా పడుకుంటారు. ఇలా అసలు చేయకూడదు. ఇలా చేయడం వల్ల గ్యాస్ పైకి వస్తుంది. దీంతో సమస్యలు మరింత పెరుగుతాయి. కనుక బాగా ఆహారం తిన్నాక వీలున్నంత సేపు కూర్చుని ఉండాలి. లేదా వాకింగ్ చేయాలి. దీంతో జీర్ణ సమస్యలు ఏర్పడకుండా చూసుకోవచ్చు. భోజనం చేసిన అనంతరం వేసే యోగాసనం ఒకటి ఉంది. అదే వజ్రాసనం. దీన్ని భోజనం చేశాక వేయవచ్చు. ఈ ఆసనాన్ని వేయడం వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి.

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా అయితే మీ జీర్ణవ్యవస్థ పని అయిపోయినట్లే



చాలా మందికి జీర్ణ సమస్యలు అయితే వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. మనం పాటించే జీవన విధానంతోపాటు తీసుకునే ఆహారం, ఇతర అంశాలు కూడా మన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. అయితే కొన్ని రకాల అలవాట్ల వల్ల మాత్రం మన జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. వాటిని పాటించడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. మంచి అలవాట్లో జీర్ణవ్యవస్థ ఆరోగ్యం బాగుపడుతుంది. కానీ చెడు అలవాట్లు ఉంటే మాత్రం జీర్ణ వ్యవస్థ పని అయిపోయినట్లే అని వైద్యులు చెబుతున్నారు. ఈ అలవాట్లు గనక మీకు ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోండి.

### సమయానికి భోజనం చేయాలి..

రోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి 3 పూటలా ఒకే సమయానికి భోజనం చేయాలి. అది కూడా త్వరగా భోజనం చేయాలి. రోజూ ఇష్టం వచ్చిన సమయానికి ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు గాడి తప్పుతుంది. దీంతో జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా గ్యాస్, అజీర్ణం, మలబద్దకం, కడుపు నొప్పి వస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం అస్తవ్యస్తంగా మారుతుంది. కనుక రోజూ ఒకే సమయానికి, అది కూడా త్వరగా తినడం అలవాటు చేసుకోండి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇక రోజూ ఆరోగ్యకరమైన ఆహారాలనే తినండి. చాలా మంది జంక్ ఫుడ్, నూనె పదార్థాలను అధికంగా తింటుంటారు. వీటి వల్ల కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. కనుక ఈ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుంది.

### నిద్ర..

చాలా మంది అన్ని అలవాట్లను సరిగ్గానే పాటిస్తుంటారు. కానీ నిద్ర విషయంలో మాత్రం తప్పు చేస్తుంటారు. రాత్రి చాలా ఆలస్యంగా నిద్రపోతుంటారు. ఉదయం కూడా నిద్ర ఆలస్యంగా లేస్తుంటారు. ఇలా జరుగుతుండడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. అజీర్తి సమస్య వస్తుంది. అలాగే జీవ గడియారం సక్రమంగా ఉండదు. కనుక జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే త్వరగా నిద్రపోయి త్వరగా నిద్రలేవాలి. అలాగే అతిగా కూడా నిద్రించకూడదు. రోజుకు తగినన్ని గంటలపాటు నిద్రించడం వల్ల జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### ఆహారం మానేయడం..

కొందరు ఆహారాలను సరిగ్గా తీసుకోరు. ఉదయం, మధ్యాహ్నం లేదా రాత్రి భోజనం మానేస్తుంటారు. లేదా ఆలస్యంగా తింటుంటారు. అస్తవ్యస్తమైన ఆహార నియమాలను కలిగి ఉంటారు. ఇలా కలిగి ఉండడం కూడా మంచిది కాదు. దీంతో కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. కనుక సమయానికి భోజనం చేయాలి. అలాగే భోజనం మానేయకూడదు. దీని వల్ల బరువు పెరుగుతారు తప్ప తగ్గరు. బరువు పెరుగుతామన్న భయం ఉంటే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి బరువును తగ్గించేందుకు సహాయం చేస్తాయి.

### బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరి..

చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను మానేసి నేరుగా మధ్యాహ్నం లంచ్ చేస్తుంటారు. ఇలా అస్సలు చేయకూడదు. ఎందుకంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మానేసే వారు రోజులో మిగిలిన సమయంలో భోజనం అధికంగా తింటారని సైంటిస్టులు చెబుతున్నారు. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను ఎక్కువగానే తీసుకోవాలి. అందులో ప్రోటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉంటే మంచిది. ఇక మధ్యాహ్నం ఒక మోస్తరుగా భోజనం చేయాలి. రాత్రి ఎంత తక్కువ తింటే అంత మంచిది. అంతే కానీ ఏ పూట కూడా భోజనం మానేయకూడదు. ఇది జీర్ణ సమస్యలను కలగజేస్తుంది. జీర్ణ వ్యవస్థకు చేటు చేస్తుంది. ఇలా కొన్ని అలవాట్లలో మార్పులు చేసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# పహెల్గమ్ ఉగ్ర దాడిని ఖండించండి మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



**నర్సంపేట తెలంగాణ సేన :** జమ్మూ కాశ్మీర్ లోని పల్గామ పర్యటక ప్రాంతంలో జరిగిన ఉగ్ర మూకలు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మౌనం పాటించి జరిగిన ఘటనను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ వైఫల్యంతో ఈ ఘటన జరిగిందని నిగ్గు వర్గాలు హెచ్చరించిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఉండటంవల్లే ఈ ప్రమాదం జరిగిందని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి రాజీనామా చేయాలని మృతి చెందిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి అంతమొందిస్తామని బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెప్పుతూ రాజకీయ లబ్ధికే వాడుకుంటుంది తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని గతంలో జరిగిన పుల్వామా దాడి నుండి నేటి వరకు దేశంలో అనేక చోట్ల ఇలాంటి మారణ హోమాలు జరగటమే నిదర్శనమని అన్నారు. దేశ భద్రత కోసం ఉగ్రవాదం అంతం అందించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్న పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు, సీనియర్ నాయకులు రామారావు, మాజీ కౌన్సిలర్లు బండి రమేష్, మండల శ్రీనివాస్, శివరాత్రి స్వామి వాసం సాంబయ్య దేవూజు సదానందం, పెండెం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి స్వామి, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, పెరమండ్ల రవి, రావుల సతీష్, రాయరాకుల సారంగం, రచ్చ రఘు, కుంకీస కుమార్ రుద్రారపు పైడయ్య, గుండెబోయిన కోటి, పోతరాజు బాబు గౌడ సంఘం అధ్యక్షుడు గిరిగాని సాంబయ్య నాయకులు పైసా ప్రవీణ్, తోట సదానందం గోనెల కర్ణాకర్, మద్దెల సాంబయ్య భోలే పాషా రాపోలు రాములు రాపోలు శీను, రాపోలు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ముషీరాబాద్, ఏప్రిల్ 26 తెలంగాణ సేన :** ముషీరాబాద్ డివిజన్, ఎంసిహెచ్ కాలనీ కమ్యూనిటీ హాలులో శనివారం ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వాంతన చారిటబుల్ ట్రస్ట్, గద్దె రామోజీ ఫౌండేషన్, జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ డాక్టర్ లు 250 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, మాజీ కార్పొరేటర్ జీ. సరిత గోవింద్ లు ముఖ్య అతిథిగా హాజరై శిబిరం ప్రారంభించారు. పేద ప్రజలు నివసించే ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. శిబిరానికి హాజరైన వారిలో కంటి సమస్యలు ఉన్నవారికి నేత్ర పరీక్ష నిర్వహించారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం.శ్రీనివాస్ మోకాలు నొప్పులు, నడుము నొప్పులు ఉన్నవారికి ఎక్సర్ సైజులను చూపించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ శిబిరంలో సీనియర్ నాయకుడు జీ.గోవింద్, ఐద్వా నగర అధ్యక్షురాలు ఎ. పద్మ, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, ప్రతినిధులు వెంకటనారాయణ, నర్సింగ్ రావు, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, స్వాంతన చారిటబుల్ ట్రస్టీ జి. హితేష్ గౌడ్, ఎంసీహెచ్ కాలనీ అధ్యక్షుడు వినీల్ కుమార్ పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమపాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

ఐటిడిఎ పిడి చిత్ర మిశ్రా



**మహబూబాబాద్, తెలంగాణ సేన ఏప్రిల్.26 :** గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుపబడుచున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభవమై నాటికి ప్రధానోపాధ్యాయులు, డిప్యూటి వార్డేన్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని, పాటశాలలోని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా, అన్ని సౌకర్యాలు సమకూర్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, దీనికి హెడ్ మాస్టర్, వార్డెన్ లు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలిని ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా అన్నారు. మహబూబాబాద్ మండలంలోని ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సందర్శించి, టాయిలెట్ల డైనింగ్, రూఫ్, కాంపౌండ్ వాల్, మైనర్, మేజర్ రిపేర్లు వెంటనే మరమ్మత్తులు చేయాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం, హెచ్.ఎం. కోటేశ్వరి, ఇంజనీరింగ్ అదికారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ









**తెలంగాణ సేన న్యూస్26 :** మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా జండా ఆవిష్కరణ వివిధ నియోజకవర్గాలు మండలాలు గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధ బాల్రెడ్డి మాజీ ఎంపీపీ బర్గెల సుదర్శన్ కూచూరు శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి యం. భాస్కర్ చంద్రశేఖర్ భాస్కరాచారి శ్రీనివాసులు రామకృష్ణ.


# ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేయాలి

చిన్న గూడూరు మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట రెండు కోట్ల రూపాయల వసూళ్లు చేసిన అవినీతి సొమ్మును రికవరీ చేయాలి



**మహబుబాబాద్ తెలంగాణ సేన ఎప్రిల్ :** తొర్రూరు డివిజన్ పరిధిలోని చిన్న గూడూరు మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అవినీతి సొమ్మును రికవరీ చేయాలని సిపిఐ(ఎంఎల్) తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న శనివారం రోజున ఒక ప్రకటనలో కోరారు. చిన్న గూడూరు మండల కేంద్రం లో ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాములో కొంతమంది వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి సుమారు 80 మంది పేదల దగ్గర రెండు కోట్ల వరకు వసూలు చేశారని డబల్ బెడ్ రూమ్ లో ఇవ్వకపోగా తీసుకున్న డబ్బులు కూడా ఇవ్వటం లేదని ఆ ప్రకటనలో తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆ నిరుపేదల పేర్లు చేర్చడానికి నేటి అధికార పార్టీ పెద్దలు మరోసారి సరికాదని అన్నారు. ఎస్సీ ఎస్టీ,బీసీ ఇతర పేదలకు తగు న్యాయం చేయాలని ఆయన ప్రకటన తెలియజేశారు. ప్రజల దగ్గర నుంచి సేకరించిన డబ్బులు బాధితులకు వెంటనే చెల్లించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీల కొందరు స్థానిక నేతల అవినీతిపై సమగ్ర విచారణ చేసి బాధిత పేదలకు ఆయన ప్రకటనలు కోరారు. స్థానిక ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,ఆర్డిఓ లు జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన చేయక తప్పదని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. బాధితులైన పేద ప్రజలకు సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ అండగా ఉంటుందని,న్యాయం జరిగే వరకూ ఉద్యమాలు చేయటానికి సిద్ధంగా ఉండాలని వీరన్న ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.ం

# ఈ జలపాతంలో స్నానం చేస్తే చర్మవ్యాధులు పోతాయట ఎక్కడ ఉంది ఎలా వెళ్లాలి



ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జల తరంగాల హోరు. మనసును పరవశింపచేసే ప్రకృతి అందాల జోరు. ఆధునిక ప్రపంచానికి సుదూరంగా, సహజత్వానికి చేరువగా ఉండి చూపరులను కళ్ళు చెదిరే తన్మయత్వానికి గురిచేసే అందాల జలపాతం హొగెనక్కల్. దగ్గరకు వెళ్ళేవరకు ఆనవాలు కూడా కనిపించని ఈ జలపాతానికి కి.మీ. దూరంనుండే ఝుమ్మనే శబ్దం వినిపిస్తుంది. దగ్గరికీ వెళ్లాక మనల్ని మనమే మర్చిపోతాం. భారతీయ నయాగరా జలపాతంగా పిలిచే ఈ జలపాతం అందాలను వానాకాలంలో చూసిన వారెవ్వరైనా ఆనందంతో తడిసిముద్దయిపోతారు. ఈ వానకాలం తప్పకుండా సందర్శించాల్సిన అందాల విడిది హొగెనక్కల్ వాటర్ పాల్స్ మీకోసం. హొగెనక్కల్ జలపాతం కావేరీ నది ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడింది.. ఇది తమిళనాడు(%చీ%) రాష్ట్రం ధర్మపురి జిల్లాలో ఉంటుంది. బెంగళూరు నుండి 180 కిలోమీటర్లు, ధర్మపురి నుండి 46 కిలోమీటర్లు దూరం లో ఉంటుంది. కార్బొనటైట్ రాళ్ళు దక్షిణాసియాలో, ప్రపంచంలోనే పురాతనమైనవిగా భావిస్తారు. ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జలపాతం.. అమితానందాన్నిచ్చే అనుభూతుల నిలయం. వానకాలంలో ఈ జలపాతం అందాలను చూడడానికి వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. జలపాతం నుండి జాలువారే నీరు రాళ్ళమీద పడినప్పుడు లేచిన నీటి తుంపర్లు పొగలాగా కనిపిస్తుంటుంది. కన్నడంలో హొగె అనగా పొగ, కల్ అంటే రాయి కలిపి హొగెనక్కల్ అంటే పొగలు చిమ్మే రాయి లేదా మంచు తుంపరల నుండి వచ్చే శబ్దం అని అర్థం.

### ఎన్నెన్నో జలపాతాలు

నిజానికి ఇక్కడ ఉన్నది ఒక జలపాతం కాదు. అనేక జలపాతాలు ఉన్నాయి. ఇవన్నీ 250 మీటర్ల ఎత్తు నుండి భూమి మీదకు దూకుతుంటాయి. వర్షపు నీరు కొండ వాలులో ప్రయాణించి హొగెనక్కల్ దగ్గర నదిలో కలుస్తుంది. ఈ వాటర్ ఫాల్స్ నీరు కావేరి డ్యాం బ్యాక్ వాటర్. కర్ణాటకలోని బ్రహ్మగిరి కొండలలో తలకావేరి వద్ద జన్మించిన కావేరీ నది తూర్పు దిక్కుగా ప్రవహిస్తుంది. కొండ వాలులో ప్రవాహవేగం పెరిగి పిల్ల కాలువలతో కలిసి వడివడిగా ముందుకు సాగుతుంది. హొగెనక్కల్ చేరేసరికి కావేరీ నది చాలా విశాలంగా తయారై కొండ చరియల మీదు గా కిందికి జారుతూ.. జలపాతాల సమూహాన్ని తయారుచేస్తుంది. ఇక్కడి రెండు కొండలు ఒకే కొండ రెండుగా మధ్యకు నిలువునా చీలినట్లు ఉంటుంది. ఆ చీలికలోనే ప్రవాహం. ఆ ప్రవాహంలో పడవ ప్రయాణం సాహసమే. జలపాతంలోని నీరు దక్షిణంగా ప్రవహించి స్టాన్లీ జలాశయంలోకి చేరుతాయి. సుమారు 60 చ.మైళ్లు విస్తీర్ణంలో ఉన్న ఈ జలాశయంపై నిర్మించిన డ్యామ్ ద్వారా జల విద్యుత్తు ఉత్పత్తి అవుతున్నది. అలాగే పంట పొలాలకు సాగు నీరూ అందుతున్నది.

### ఔషధగుణాల నీరు

హొగెనక్కల్ ఆరోగ్యపరంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు పోతాయంటారు. ఈ ప్రదేశం మసాజ్‌కు ప్రసిద్ధి. ఆయుర్వేద తైలాలతో చేసే మర్దనతో కీళ్లనొప్పులు, అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయంటారు. వేలాదిమంది ఈ జలపాతం కింద జలకాలాడుతారు. దానికనుగుణంగా ఇక్కడ వంతెనలు ఏర్పాటు చేశారు. ఇక్కడి స్థానికులకు ఆయుర్వేద తైలాల తయారీ ఓ కుటీర పరిశ్రమ.

### చేపలు రుచి చూడాల్సిందే

హొగెనక్కల్ ట్రిప్‌లో మర్చిపోకుండా రుచి చూడాల్సింది ఒకటుంది. నదిలో చేపలు పట్టి అక్కడే కాల్చి ఇస్తారు. ఇక్కడి అందాలను చూడడానికి వచ్చే వారిలో చాలామంది ఈ చేపల రుచిని ఆస్వాదిస్తారు. జలపాతం హోరులో జలపుష్పాలను ఆరగిస్తుంటే.. ఆ రుచి మరెక్కడా లభించదనిపిస్తుంది. అరుదైన ప్రకృతి సోయగాలను సొంతం చేసుకున్న ఈ ప్రదేశంలో ఎంతసేపు ఉన్నా ఇంకా ఉండాలనే అనిపిస్తూ ఉంటుంది.

### అందాలను వీక్షిస్తూ

బెంగళూరు నుండి ఉదయం బయలు దేరి రాత్రికి తిరిగి బెంగళూరు చేరితే ట్రిప్ థ్రిల్‌గా ఉంటుంది. బెంగళూరులో బయలు దేరినప్పటి నుండి ఎంజాయ్‌మెంట్ మొదలైనట్లే. సిటీ దాటి గ్రామీణ ప్రాంతంలోకి దారి తీసినప్పటి నుండి ప్రకృతి సిద్ధమైన సహజ అందాలు ఒక్కొక్కటిగా కనువిందు చేస్తాయి. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి మల్బరీ తోటలుంటాయి. ఇక్కడ పట్టుపురుగుల పెంపకం కేంద్రాలు ఎక్కువ. వెడల్పాటి ఆకులను సన్నగా కత్తిరించి పురుగులకు ఆహారంగా వేస్తుంటారు. తీసేవాళ్ళు హొగెనక్కల్‌ను రొమాంటిక్ పాటలు తీయడానికి ఎన్నుకుంటారు.


### వానకాలంలో..

ఎండాకాలంలో, నీరు ఎక్కువగా లేని సమయంలో ఈ జలపాతంలో తెప్పలపై పయనిస్తారు. వానాకాలంలో నిపుణులైన మత్స్యకారుల సహాయంతో తెప్పల విహారం ఉంటుంది. అత్యంత సాహసంగా సాగే ఈ క్రీడలో వెదురు బద్దలతో తయారు చేసిన ఒక చిన్న బోటును ఉపయోగిస్తారు. హంపి సందర్శనకు వచ్చిన పర్యాటకులు నదిలో తెప్ప ప్రయాణం చేస్తారు. నదిలో తెప్పపై పయానిస్తూ.. హంపి శిథిలాలను చూడడం అద్భుతమైన అనుభూతి. అలల తాకిడి ఎక్కువగా ఉన్న చోట ఈ తెప్ప ప్రయాణం మరింత ఆనందం కలిగిస్తుంది.

### ఎలా వెళ్లాలి?

తమిళనాడు రాష్ట్రంలో ఉన్నా.. బెంగళూరు నుంచి ఇక్కడికి చేరుకోవడం సులభం. బెంగళూరు వరకు విమా నం, రైలు మార్గాల్లో చేరుకోవాలి. అక్కడి నుంచి రోడ్డు మార్గం 180 కి.మీ. ఈ ప్రాంతానికి 115 కి.మీ దూరం లో ఉన్న సేలం వరకు రైలు మార్గం ద్వారా వెళ్లి అక్కడి నుంచి టాక్సీలో, బస్సులో హొగెనక్కల్ చేరుకోవచ్చు. బెంగళూరు నుండి 4గంటల్లో, చెన్నై నుంచి 6 గంటల్లో, సేలం నుంచి 2 గంటల్లో, ధర్మపురి నుంచి గంటలో చేరుకోవచ్చు. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి తివాచీ పరిచినట్లుగా మల్బరీ తోటలు ఉంటాయి.

## జీఐఎస్‌కు ససేమిరా సర్వేకు అడుగడుగునా వ్యతిరేకత



**అనుమానాలను నివృత్తి చేయడంలో బల్దియా విఫలం**

**మూడు నెలలు గడిచినా.. 15వేల ఆస్తులు మాత్రమే గుర్తింపు**

**రాబోయే 15 నెలల్లో 20 లక్షల ఆస్తుల గుర్తింపు అసాధ్యమే..**

**అభిప్రాయపడుతున్న నిపుణులు**

**అందరి ఆమోదం తర్వాతే సర్వే చేయాలని డిమాండ్**

బీ గ్రేటర్‌లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జీఐఎస్) సర్వేకు ప్రజల నుంచి అడుగడుగునా వ్యతిరేకత ఎదురువుతున్నది. 'ఇంటికి సంబంధించిన వివరాలు బల్దియా వద్ద ఉన్నాయి. ప్రాపర్టీ ట్యాక్స్ కడుతున్నాం'.. మళ్లీ సమాచారం కావాలం'టూ.. రావడంపై ప్రజలు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎందుకు సర్వే చేస్తున్నారో అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం, అనుమానాలను నివృత్తి చేయకపోవడంతో ప్రజలు సహకరించడం లేదు. సర్వేకు అడ్డంకులు వస్తుండటంతో నిర్ణీత గడువులోగా లక్ష్యం దాటడం కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి, అందరి ఆయోదం తర్వాతే సర్వే ప్రక్రియ చేపట్టాలని నిపుణులు చెబుతున్న మాట. జీహెచ్‌ఎంసీ పరిధిలో జీఐఎస్ సర్వే ప్రక్రియ ఈ ఏడాది జూలై 30న ప్రారంభించారు. ఈ జీఐఎస్ సర్వేకు జీహెచ్‌ఎంసీ దాదాపు రూ. 21 కోట్లు ఖర్చు చేస్తున్నది. గ్రేటర్ పరిధిలో ప్రతి ఆస్తిని, నిర్మాణాన్ని, ఖాళీ ప్లాట్లను, నివాసాలను, వ్యాపార భవనాలను గుర్తించి.. మ్యాపింగ్ చేసేందుకు గరిష్ఠంగా 18 నెలల గడువు తీసుకుని 20 లక్షల ఆస్తులను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే గడిచిన మూడు నెలల్లో 15వేల ఆస్తులను మాత్రమే లెక్కించినట్టు అధికారులు చెబుతున్నారు. మూడు నెలల్లో కనీసం 15వేల ఆస్తుల గుర్తింపునకే పరిమితమైతే వచ్చే 15 నెలల్లో 20 లక్షల ఆస్తుల గుర్తింపు సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతున్నది. ఈ సర్వేపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడంతో ఈ ప్రక్రియ కేవలం ప్రకటనలకే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని ప్రాంతాల్లో సర్వే చేశారు..? ఎన్ని ఆస్తులను గుర్తించారు? డ్రోన్ సర్వేలు ఎక్కడెక్కడ చేశారు? ఇంటింటి సర్వేలు ఏ ప్రాంతాల్లో పూర్తి చేశారు..? అనేది గోప్యంగా ఉంచడం మరిన్ని అనుమానాలకు తావిస్తున్నది.

**ఇంటింటికీ డిజిటల్ డోర్ నంబర్లు**

ఇంటింటికీ ప్రత్యేకంగా డిజిటల్ డోర్ నంబర్లు ఇస్తామని, దానిపై క్యూఆర్ కోడ్ వల్ల ఆ ఇంటికి లేదా వీధిలో ఎలాంటి సేవలు అందుతాయనే విషయాలు క్షణాల్లో తెలిసిపోతాయని చెప్పారు. డోర్ టు డోర్ సర్వేలో అవసరమైన సపోర్ట్ డాక్యుమెంట్లతో పాటు ప్రాపర్టీస్, యుటిలిటీస్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్స్‌కు సంబంధించిన సమాచారాన్ని మాత్రమే సేకరిస్తారని స్పష్టం చేశారు. కాగా, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి సేకరిస్తున్న వివరాలతో చాలా మంది ఆందోళన చెందుతున్నారు. సర్వేకు వచ్చిన అధికారులు, సిబ్బంది జీహెచ్‌ఎంసీకి సంబంధించిన వారేనా? లేదంటే ప్రైవేట్ వ్యక్తులా? అన్న కోణంలో కొందరు? సమగ్ర వివరాలు ఇస్తే ..ఆస్తిపన్ను భారం మరింత పడుతుందని మరికొందరు? జీహెచ్‌ఎంసీ వద్ద వివరాలు ఉన్నప్పటికీ మళ్లీ ఎందుకు అడుగుతున్నారని మరికొందరు సర్వేకు దూరంగా ఉంటున్నారు.

# రోజూ బాదాం తింటే.. ఈ నాలుగు గ్యారెంటీ!



మంచి ఆరోగ్యం కోసం తినాల్సిన వాటి గురించి సదా ఆరోగ్య నిపుణులు ద్వారా వింటుంటాం. అయితే అవి మన వల్ల కాదని, ఇష్టం లేదనో లేక ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పక్కన పెట్టేస్తాం. కానీ కొన్ని రకాల నట్స్ మాత్రం ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. వాటిని మన డైట్‌లో భాగం చేసుకుంటే చాలామటుకు ఆరోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయి. అలాంటి వాటిల్లో ఒకటి బాదంపప్పు. బరువుతగ్గేందుకు, వ్యాధినిరోధక శక్తిని పెండచడంతో దీనికి సాటి మరొకటి లేదని నొక్కి చెబుతున్నారు నిపుణులు. పైగా ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవో పరిశోధనాత్మకంగా వివరించి చెప్పారు. అవేంటంటే..!.గుండె ఆరోగ్యం: ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలోనూ, డయాస్టొలిక్ రక్తపోటును కొద్దిగా తగ్గించడంలో సహాయపడుతుంది. పైగా మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతుంది. బరువు నిర్వహణ: రోజూ కనీసం 50 గ్రాముల బాదం తీసుకుంటే బరువు పెరగమని నమ్మకంగా చెబుతున్నారు నిపుణులు. బరువు తగ్గాలనుకున్న వారికి ఇది మంచి హెల్ప్ అవుతుందని అన్నారు. బాదం ప్రయోజనకరమైన గట్ బాక్టీరియాను పెంచుతుంది. జీవక్రియ ఆరోగ్యానికి సహాయపడుతుంది. **బ్లడ్ షుగర్:** బాదం ఫాస్టింగ్ బ్లడ్ గ్లూకోజ్, హెచ్‌బీఏ1సీస్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. వేగాక బాదంలో మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే పోషకాలు అధికంగా ఉన్నందున రోజవారి ఆహారంలో భాగం చేసుకోవడం చాలా మంచిదని చెబుతున్నారు నిపుణులు. ప్రస్తుతం తమ అధ్యయనాలు బాదం ప్రయోజనాలను బలంగా హైలెట్ చేశాయని అందువల్ల ప్రతిఒక్కరూ తప్పనిసరిగా తమ డైట్‌లో భాగం చేసుకోవాలని సూచించారు. ఇక వాటి పూర్తి ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు మరిన్ని పరిశోధనలు అవసరమని తెలిపారు నిపుణులు.

# వేసవిలో మహాపానీయం 'మజ్జిగ'..! ఆరోగ్యానికి ఏవిధంగా మేలు చేస్తుందంటే..



వేసవికాలంలో మజ్జిగ మహాపానీయం ఆరోగ్యానికి మంచిది. ఎండదెబ్బ నుంచి ఉపశమనం పొందడానికి ఎంతగానో ఉపయోగపడటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాంటి పానీయానికి సంస్కృతంలో తక్రం, మథితం, ఉదశ్విత్తు అని మూడు పేర్లు ఉన్నాయి.

తక్రం : నాలుగో వంతు నీరుపోసి తయారు చేసేది తక్రం.

వేడి నుంచి ఉపశమనాన్నిస్తుంది..

గతంలో అయితే ఇంటికి వచ్చిన అతిథులకు.. ఎండలో వచ్చిన వారికి, వెళ్లే వారికి మజ్జిగను ఇచ్చేవారు. బాగా చిలికిన మజ్జిగలో ఒక నిమ్మకాయరసం, తగినంత ఉప్పు, చిటికెడు పంచదార కలిపి ఇచ్చేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలకు వెళ్లే వారు గాజుసీసాలో మజ్జిగ తీసుకెళ్తే ఎండ దెబ్బ నుంచి ఉపశమనం కలుగుతుంది.

వేసవిలో కూర్చిక పానీయం..

ఒక గ్లాసు పాలు తీసుకుని కాచి చల్లార్చి అందులో రెండు గ్లాసుల పుల్లని మజ్జిగ కలపాలి. ఈ పానీయాన్ని కూర్చిక అంటారు. ఇందులో పంచదార, ఉప్పు బదులుగా ధనియాలు, జీలకర్ర, శొంఠి ఈ మూడింటినీ 100 గ్రాములు చొప్పున దేనికదే మెత్తగా దంచి కలుపుకోవాలి. ముందుగా ఈ మూడింటినీ కలిపి తగినంత ఉప్పు చేర్చి దాన్ని ఒక సీసాలో భద్రపరచుకోవాలి.కూర్చికను తాగినప్పుడల్లా అందులో ఈ మిశ్రమాన్ని ఒక చెంచా మోతాదులో కలిపి తాగితే.. వడదెబ్బ కొట్టదు. పేగులకు బలాన్నిస్తుంది. జీర్ణకోశ వ్యాధులన్నింటికీ ఇది మేలు చేస్తుంది. దప్పికని పోగొడుతుంది.మజ్జిగ తాగేవారికి ఏ వ్యాధులూ దరిచేరవని, వచ్చిన వ్యాధులు తగ్గి తిరిగి తలెత్తకుండా ఉంటాయని, విషదోషాలు, దుర్భలత్వం, చర్మరోగాలు, ధీర్ఘకాలిక వ్యాధులు, కొవ్వు, అమితవేడి తగ్గిపోతుందని, శరీరానికి మంచి వర్చస్సు కలుతుందని యోగరత్నాకరంలో పేర్కొన్నారు.

# రోజూ ఉదయాన్నే ఒక కప్పు బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగితే



బూడిద గుమ్మడికాయల గురించి అందరికీ తెలిసిందే. చాలా మంది ఇవి కేవలం దిష్టి తీసేందుకే పనికొస్తాయని అనుకుంటారు. వాస్తవానికి బూడిద గుమ్మడికాయలను మనం తినవచ్చు. కొందరు వీటితో పలు రకాల వంటకాలను కూడా చేస్తుంటారు. బూడిద గుమ్మడికాయలను తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. వీటి జ్యూస్‌ను కూడా తీసి తాగవచ్చు. చైనా, ఇండియాలలో ఈ కాయలను ఎక్కువగా పండిస్తారు. ఈ క్రమంలోనే రోజూ బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. అనేక వ్యాధులను తగ్గించడంలో ఈ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక పోషకాలను పొందవచ్చు.

**పోషకాలకు నెలవు..**

బూడిద గుమ్మడికాయల్లో క్యాల్షియం, మెగ్నిషియం, పొటాషియం, జింక్, విటమిన్ సి, బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. అలాగే అల్సర్లను నయం చేసే అల్సర్ ఇన్‌హిబిషన్ లక్షణాలు కూడా ఈ కాయల్లో ఉంటాయి. అదేవిధంగా యాంటీ యాంజియోజెనిక్, రెనాల్ ప్రొటెక్షన్, యాంటీ డయేరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, అనాల్జెసిక్ గుణాలు, యాంటీ డయాబెటిక్, యాంటీ డిప్రెసెంట్ లక్షణాలు కూడా బూడిద గుమ్మడికాయల్లో ఉంటాయి. అందువల్ల మనల్ని రోగాల బారి నుంచి రక్షించడంలో ఈ కాయలు అద్భుతంగా పనిచేస్తాయని వైద్యులు చెబుతున్నారు.


**పైల్స్ నుంచి ఉపశమనం..**

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. శరీరంలోని శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా చురుగ్గా పనిచేస్తారు. బూడిద గుమ్మడికాయకు చలువ చేసే గుణం ఉంటుంది. కనుక దీని జ్యూస్‌ను తాగితే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. దీంతో శరీరం చల్లగా మారుతుంది. పైల్స్ సమస్య ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో పనిచేస్తుంది. పైల్స్ దెబ్బకు తగ్గుముఖం పడతాయి. ఈ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. గ్యాస్, కడుపులో మంట, నొప్పి తగ్గుతాయి.

**ఎలాగైనా తాగవచ్చు..**

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది కనుక కఫం ఎక్కువగా తయారయ్యేవారు, దగ్గు, జలుబు సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగకపోవడమే మంచిది. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రకరకాలుగా తయారు చేసుకుని తాగవచ్చు. ఇందులో నిమ్మరసం, ఉప్పు, పుదీనా రసం, కొత్తిమీర రసం కలిపి తాగవచ్చు. లేదా ఈ జ్యూస్‌క్షల పుచ్చకాయ రసం, నీళు ,, పెరుగు, తేనె కలిపి జ్యూస్‌లా చేసి తాగవచ్చు. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో పెరుగు, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి, జీలకర్ర పొడి కలిపి తీసుకోవచ్చు. లేదా ఈ జ్యూస్‌లో నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పు కలిపి తాగవచ్చు. ఇలా పలు రకాలుగా బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తీసుకోవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# హైబీపీ తగ్గాలంటే ఈ డైట్‌ను పాటించండి రిజల్ట్ మీరే చూస్తారు




ఆరోగ్యంగా ఉండాలంటే డైట్‌ను కచ్చితంగా పాటించాలి. మనం పాటించే డైట్ వల్లే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. అయితే హైబీపీని తగ్గించుకునేందుకు కూడా డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. హైబీపీ అనేది ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారికి కూడా వస్తోంది. అలాంటి వారు డాష్ డైట్‌ను పాటిస్తే ఫలితం ఉంటుంది. దీన్నే డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్ (%ణూూాం%) అని కూడా అంటారు. ఈ డైట్ ప్రస్తుతం బాగా ట్రెండ్ అవుతోంది. హైబీపీ తగ్గాలంటే ఈ డైట్‌ను పాటించాలని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు. ఇక ఈ డైట్‌ను ఏమిటో, ఇందులో భాగంగా ఎలాంటి ఆహారాలను తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**ప్రాసెస్డ్ ఫుడ్స్ తినకూడదు..**

డాష్ డైట్ అనేది ప్రాసెస్ చేయబడిన ఆహారాలకు దూరంగా ఉండాలనే నియమాన్ని సూచిస్తుంది. ఈ డైట్‌ను పాటించే వారు అలాంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు. అందుకు బదులుగా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, ప్రోటీన్లు ఉండే ఆహారాలు, ఆరోగ్యకరమైన కొవ్వులను తినాలని ఈ డైట్ సూచిస్తుంది. ఇందులో భాగంగా చక్కెర తీసుకోవడాన్ని తగ్గించాలి. అనారోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను, సోడియం ఎక్కువగా ఉండే ఆహారాలను కూడా తీసుకోవడం మానేయాలి. అప్పుడు డాష్ డైట్ పాటించినట్లు అవుతుంది.

**తృణ ధాన్యాలను ఎక్కువగా తినాలి..**

ఈ డైట్‌లో భాగంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఇవి బీపీని తగ్గిస్తాయి. అన్ని విధాలుగా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. తృణ ధాన్యాలను తినడం కూడా డాష్ డైట్‌లో ఒక భాగం. తృణ ధాన్యాలను రోజువారి ఆహారంలో కచ్చితంగా తీసుకోవాలి. ముఖ్యంగా బ్రౌన్ రైస్, క్వినోవా, గోధుమలతో చేసిన బ్రెడ్‌ను తినాల్సి ఉంటుంది. ఈ ఆహారాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీంతో రక్తంలోని చక్కెర స్థాయిలు తగ్గుతాయి.


**అనారోగ్యకరమైన కొవ్వులను తీసుకోవద్దు..**

డాష్ డైట్‌లో భాగంగా లీన్ ప్రోటీన్లను ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. అంటే చికెన్, చేపలు, బీన్స్, నట్స్ అన్నమాట. అదేవిధంగా మటన్ తినడం తగ్గించాలి. అలాగే కొవ్వు ఎక్కువగా ఉండే పాలు, పెరుగు తీసుకోరాదు. దీంతోపాటు గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరిచే ఆహారాలను తినాలి. ఇక డాష్ డైట్ ప్రధాన ఉద్దేశం ఏమిటంటే.. సోడియంను దాదాపుగా చాలా వరకు తగ్గించాలి. సోడియం తీసుకోవడాన్ని పూర్తిగా తగ్గిస్తే బీపీ తగ్గుతుంది. దీంతో హైబీపీ నియంత్రణలో ఉంటుంది. ఇలా డాష్ డైట్‌ను పాటించడం వల్ల హైబీపీని ఎవరైనా సరే సులభంగా కంట్రోల్ చేయవచ్చు. ఇక హైబీపీ కంట్రోల్ అవ్వాలంటే బరువును నియంత్రణలో ఉంచుకోవాల్సి ఉంటుంది. గుండె ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. బీపీ, షుగర్ రెండూ ఉన్నవారు షుగర్‌ను కూడా కంట్రోల్ చేయాలి. దీంతో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

# సైకిలే ఆమె ప్రపంచం







సైకిల్ తొక్కడం పిల్లలకు సరదా. యువతకు సాహసం. పెద్దలకు ఆరోగ్యం. అమెరికా అమ్మాయి లేల్ విల్‌కాక్స్‌కి సైకిలే ప్రపంచం.స్నేహం, సాహసం, ప్రేమ, ప్రయాణం, జీవితం.. తనకన్నీ సైకిలే అంటుందామె. అబ్బాయి ప్రేమలో పడి సైక్లింగ్ అలవాటు చేసుకున్న ఆ అమ్మాయి.. బ్రేకప్ అయినా సైకిల్ రైడ్‌ని బ్రేక్ లేకుండా సాగించింది. అదే సైకిల్‌పై ప్రపంచాన్ని చుట్టొచ్చి గిన్నిస్ రికార్డులకెక్కింది! ఆ సాహస ప్రేమగాథే ఈ సైకిల్ రైడ్! లేల్ విల్‌కాక్స్ అమెరికాలోని అలస్కాలో పుట్టి పెరిగింది. నేచురల్ సైన్స్, ఫ్రెంచ్ సాహిత్యంలో బ్యాచ్‌లర్ డిగ్రీ చదివింది. పదిహేనేండ్ల కిందట నికొలస్ కమన్ అనే అబ్బాయి ఆమెకు పరిచయమయ్యాడు. అతని ప్రేమలో పడింది. అతనితోపాటే సైకిల్ ప్రేమలోనూ పడింది. ప్రేమ, సైకిల్ రైడ్ రెండే ప్రపంచం అన్నట్టుగా సాగిపోయారిద్దరూ. ప్రేమికుడితో కలిసి సైకిల్ రైడ్ మొదలుపెట్టింది. ప్రేమలో అలా సాగిపోతున్న ఆ జంట లక్ష్యం.. లక్ష మైళ్ల దూరం కలిసి ప్రయాణించడం. అందుకోసం 30కి పైగా దేశాలు పర్యటించాలని అనుకున్నారు. అమెరికాలోని కొన్ని నగరాల్లో సైకిళ్లపై విహరించారు. ఈ ప్రయాణంలో పాఠశాల పిల్లల కోసం సైకిళ్లను సేకరించడం, విద్యార్థులకు సైకిల్ మరమ్మతులు నేర్పించడం లాంటివి చేసేవారు. ఈ క్రమంలో విల్‌కాక్స్ %టత్రుఅం ూాఎ% 2016 పోటీల్లో పాల్గొంది. పోటీలో భాగంగా అమెరికా పశ్చిమ తీరం నుంచి బయలుదేరి తూర్పు తీరానికి చేరుకోవాలి. 4,400 మైళ్ల దూరాన్ని 18 రోజుల్లో అలవోకగా పూర్తి చేసింది విల్‌కాక్స్. సైక్లిస్టులు ధరించే ప్రత్యేకమైన దుస్తులు లేకుండా, సాధారణ డ్రెసింగ్‌తో పోటీపడ్డ ఆమె గెలుపును చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ రైడ్‌ను పూర్తి చేసిన తొలి మహిళగా, గెలిచిన మొదటి అమెరికన్‌గా రికార్డ్ సృష్టించింది. ఆ తర్వాత లెక్కలేనన్ని సైకిల్ రైడ్స్‌లో గెలిచింది. ఎంత గెలిచినా ప్రపంచ సైకిల్ యాత్ర చేయాలన్న కోరిక తీరలేదు. ఆ లక్ష్యం కోసం ప్రణాళికలు రూపొందించుకుని సాగుతున్న విల్‌కాక్స్, కమన్ జోడీ 2017లో విడిపోయింది. ఉత్సాహంగా సాగిన వాళ్ల ప్రయాణానికి బ్రేక్ పడింది.

**ప్రపంచ యాత్ర**

కమన్‌తో ప్రేమ చెడినా అతని వల్ల అలవడిన సైకిల్ రైడ్‌ని విల్‌కాక్స్ వదిలిపెట్టలేదు. చికాగో నగరంలో మే 26న ప్రపంచ సైకిల్ యాత్రను మొదలుపెట్టింది. 1,268 కిలోమీటర్ల దూరంలో ఉన్న న్యూయార్క్ చేరుకొని తొలి లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తిచేసింది. ఆ తర్వాత ఐరోపా యాత్ర కోసం విమానంలో బయలుదేరి పోర్చుగల్‌లో వాలింది. అక్కడి నుంచి తూర్పు దిశగా సవారీ చేస్తూ స్పెయిన్, ఫ్రాన్స్, బెల్జియం, నెదర్లాండ్, జర్మనీ, స్విట్జర్లాండ్, ఇటలీ, ఆస్ట్రియా, స్లొవేకియా, క్రొయేషియా, బోస్నియా, సెర్బియా, బల్గేరియా, టర్కీ, జార్జియా దేశాల మీదుగా సైకిల్ యాత్ర కొనసాగించింది. రెండో దశలో 7,683 కిలోమీటర్ల భారీ దూరాన్ని సులభంగా దాటేసింది. అంతే ఆత్మవిశ్వాసంతో ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టింది. జూలై మాసమంతా ఆ దేశంలోనే గడిపింది. తర్వాత న్యూజిలాండ్‌కు చేరుకొని వారంలో అక్కడ పర్యటన ముగించింది. అక్కడి నుంచి ఉత్తర అమెరికా బయలుదేరింది. అలస్కాలోని ఆంకోరేజ్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించింది. ఆంకోరేజ్ నుంచి పశ్చిమ కెనడాకు దిగువగా తీర ప్రాంతంలో సైకిల్ యాత్ర సాగిస్తూ లాస్ ఏంజెల్స్ మీదుగా మొట్టమొదట తాను బయలుదేరిన చికాగోకు చేరుకుంది. ఇలా సెప్టెంబర్ 11న ప్రపంచ సైకిల్ యాత్రను ముగించింది.

**ప్రేమ యాత్ర**

108 రోజుల 12 గంటల 12 నిమిషాల సుదీర్ఘమైన ప్రయాణంలో 18,125 మైళ్లు ప్రయాణించింది విల్‌కాక్స్! రోజుకు సగటున 166 మైళ్ల దూరం ప్రయాణం చేసిందంటే ఆమె సంకల్ప బలాన్ని అర్థం చేసుకోవచ్చు. కొండ ప్రాంతాలు, ఎగుడు దిగుడు దారుల్లోనూ మొక్కవోని దీక్షతో ప్రయాణం సాగించింది. మంచి రోడ్డు మార్గం ఉన్న రోజు 200 మైళ్ల దూరాన్ని అలవోకగా సైక్లింగ్ చేశానని విల్‌కాక్స్ చెప్పుకొచ్చింది. ఈ సుదీర్ఘ ప్రయాణంతో సైకిల్‌పై ప్రపంచాన్ని వేగంగా చుట్టొచ్చిన మహిళగా ఆమె ప్రపంచ రికార్డు నెలకొల్పింది. స్కాటిష్ సైక్లిస్ట్ జెన్నీ గ్రహమ్ ఆరేండ్ల క్రితం%ొ% 124 రోజుల 11 గంటలు సైకిల్‌పై ప్రయాణించి గిన్నిస్ రికార్డుల కెక్కింది. ఆ రికార్డుని విల్‌కాక్స్ అధిగమించి చరిత్రకెక్కింది. 38 సంవత్సరాల వయసులో ఈ రికార్డ్ సాధించడం మరో అద్భుతం.


**సైకిల్ సవారీ అంటే సుదూర**

ప్రయాణమే కాదు.. అదో సాహసం. ఎత్తయిన పర్వతాలు, లోతట్టు ప్రాంతాలు, మంచు ఎడారులు, తుఫానులు, దుర్గమ అరణ్యాలు, నదులు దాటేందుకు ఎన్నో సాహసాలు చేస్తూ రాత్రీ పగలు ప్రయాణించాలి. అలసట తప్ప భీతి లేని ఈ ప్రయాణంలో ఆమెకు మరో తోడు దొరికింది. రిగులే అనే ఫొటో జర్నలిస్ట్‌ని వివాహమాడింది. ఆయన కూడా ఆమెతో కలిసి సైకిల్ రైడ్ మొదలుపెట్టాడు. విల్‌కాక్స్ సైకిల్ యాత్రలను డాక్యుమెంటరీలు తీసి భార్యపై ప్రేమను చాటుకున్నాడు.

**హిమాలయాల కన్నా ఎత్తు**

సముద్రాలు, అగ్ని పర్వతాలు, ఎడారులతో ఉన్న భూమిపై ఒకచోట నుంచి బయలుదేరి ప్రపంచమంతా సైకిల్‌పై చుట్టి రావడం సాధ్యం కాదు. కాబట్టి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సైకిల్ యాత్రికులకు కొన్ని మినహాయింపులు ఇచ్చింది. ఒక ఖండం నుంచి మరో ఖండానికి ప్రయాణించడానికి ఇతర ప్రయాణ మార్గాలు ఎంచుకునే వెసులుబాటు కల్పించింది. కానీ, మొత్తం యాత్ర 18,000 మైళ్ల దూరానికి తగ్గ కూడదు. ఉత్తర, దక్షిణ ధృవ సమీప ప్రాంతాల మధ్య సైకిల్ యాత్ర కొనసాగించాలనే నిబంధనా ఉంది. ఈ షరతులకు అనుగుణంగా తన ప్రపంచ యాత్ర లక్ష్యాన్ని నిర్దేశించుకుని సునాయాసంగా విల్‌కాక్స్ లక్ష్యం చేరుకుంది. గిన్నిస్ రికార్డులకెక్కింది. విల్‌కాక్స్ ప్రపంచ యాత్ర ద్వారా దూరంతోపాటు భూగోళాన్ని కింది నుంచి పైకి ఎగబాకిందని చెప్పాలి. అలా గుండ్రంగా ఉన్న భూమిపై ఆమె 6,29,880 అడుగుల ఎత్తుకు సైకిల్‌పై ఎగబాకింది! ఈ ఎత్తు హిమాలయాల కంటే 21 రెట్లు ఎక్కువన్నమాట. ఆశ్చర్యంగా ఉంది కదా!

# ఎముకలకు బలమిద్దాం!



జీవనశైలిలో మార్పులు, ఆహారంలో పోషకాలు లోపించడం, ఇతర కారణాల వల్ల నడి వయసులోనే ఎన్నెన్నో రుగ్మతలు పలకరిస్తున్నాయి. యుక్త వయసులోనే కీళ్ల నొప్పుల బారినపడుతున్నారు. విటమిన్ డి, క్యాల్షియం లోపంతో చాలామంది ఎముకలకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఎముక నిర్మాణంలో క్యాల్షియం ఎంత ముఖ్యమో విటమిన్ డి అంతే ముఖ్యమైనది. ఈ రెండూ సరిపడా అందితేనే ఎముకలు పటిష్టంగా ఉంటాయి. ఆహారం ద్వారా శరీరంలోకి చేరిన క్యాల్షియం ఎముకకు చేరాలంటే విటమిన్ డి కీలక పాత్ర పోషిస్తుంది. క్యాల్షియంను చేర్చే క్రమంలో విటమిన్ డి ఒక వాహకంలా పనిచేస్తుంది. విటమిన్ డి తగినంత లేకుంటే ఆహారం, సప్లిమెంట్స్ ద్వారా ఎంత క్యాల్షియం తీసుకున్నా వ్యర్థమవుతుంది. అందుకే క్యాల్షియంతో పాటు విటమిన్ డి కూడా శరీరానికి అందించాలి. నిజానికి మన చర్మంలో క్రియారహిత రూపంలో విటమిన్ డి ఉంటుంది. ఎప్పుడైతే సూర్యరశ్మి తగులుతుందో అప్పుడు డి విటమిన్ యాక్టివ్ అవుతుంది. అందుకే ప్రతి రోజు ఉదయం పూట కనీసం గంట సేపు ఎండ తగిలేలా చూసుకోవాలి.

**బలహీనం కావడం వెనుక..**

శరీరంలో క్యాల్షియం, విటమిన్ డి తగ్గటం
అధిక బరువు, వ్యాయామం లేకపోవటం
మద్యపానం, ధూమపానం దురలవాట్లు
సూర్యరశ్మి సోకకుండా ఉండటం
పోషకాహార లోపం

**నివారణ ఇలా..**

చిన్న వయస్సు నుంచే జాగ్రత్త పడాలి ప్రతి రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి ఉదయం 8 గంటల లోపు సూర్యరశ్మి సోకేలా జాగ్రత్తపడాలి మద్యపానం, ధుమపానం లాంటి వ్యసనాలకుదూరంగా ఉండాలి క్యాల్షియం, విటమిన్ డి ఉన్న ఆహారం తీసుకోవాలి క్యాల్షియం ఉండే పదార్థాలుపాలకూర, కరివేపాకు, క్యారెట్, నువ్వులు, గడ్లు, సోయాబీన్స్, బాదం, బ్రకోలీ, పాలు, పెరుగు, క్యాబేజీ, నారింజ, చిరు ధాన్యాలు.

**విటమిన్ డి ఉండే పదార్థాలు**

చేపలు, చేప నూనెలు, గుడ్డు పచ్చసొన, చీజ్, కాలేయం, పుట్టగొడుగులు, పాలు, పెరుగు, పాల ఉత్పత్తులు, సూక్ష్మ పోషకాలు కలిసిన నూనెలు, చిరుధాన్యాలు, నువ్వులు.

# సత్యనిష్ఠే.. ఏకైక మార్గం



'భావనమే' జీవనం. జీవ దేహం కేవలం ఒక ఉపకరణం. ఇంద్రియ గ్రహణం, ప్రజ్ఞ, ఉద్వేగాలు, అభ్యాసం, అస్తిత్వరూపం, నిర్ణయాలు, పట్టుదల, అనుభూతి విస్తృతి.. అన్నీ భావప్రపంచమే. అయితే .. ఈ భావప్రపంచం సత్య, శాంత, స్పష్ట సమర్థతతో, సుసంస్కారంతో సాగాలంటే.. శరీరం సంతులిత సమర్థతతో పనిచేస్తూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరం. కానీ, తగినంత ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా చాలావరకు భావప్రపంచం సమర్థతతో పనిచేయకపోవడం కీలకమైన సమస్య. అందులోనూ అధికారం, ధనం, విద్య (మేధస్సు) ఉన్నవారిలో ఈ దోషం ఉండటం సమాజానికి ప్రబలమైన సమస్య. భావప్రపంచాన్ని సంస్కారబలంతో నడుపగలిగింది సదా 'సత్యనిష్ఠ'. సత్యజీవనం.. విద్య. అసత్య జీవనం.. అవిద్య. దైనందిన మానవ జీవనం సత్యాసత్యాల 'మిశ్రమం'. 'సమానతా భావమయమైన' సరళజీవనం, సమష్టి శాంతి, నిర్భయత, ఆరోగ్యం, కృషి, పరస్పర ఆదరణ, ఆధ్యాత్మిక సాధన, సంతృప్తి, ఆనందానుభవం ఇవన్నీ అనివార్యంగా సత్యాన్ని ఆశ్రయించి సాగుతుంటాయి. 'ఆధిక్యతాభావమయమైన' సంపద్గత జీవనం, కాంక్ష , ప్రకృతిశోషణ, ఘర్షణ, హననం, ఆక్రమణ, ప్రాణనష్టం, భయం ఇవి అసత్యాన్ని ఆశ్రయించి సాగుతాయి. మానవ 'జీవితాన్ని శాసించవలసిన సత్యాలు ఇవి..

**వ్యక్తిస్థాయిలో..**

'యద్దృశ్యం తన్నశ్యం'– కనిపించే 'పదార్థజగత్తు' ఏ మినహాయింపు లేకుండా%ూ% ఎప్పటికైనా కాలం మింగేసేదే. లోకంలో అందరూ మరణించినట్లే నేనూ పోతానుబీ నేను నా పూర్వీకులను గుర్తుచేసుకోనట్లే, తరువాతి కాలంలో నన్ను ఎవరూ తలచుకోరు.. అన్న బలమైన స్పృహతో సహజంగా జీవించడం.నేను, నా గొప్పతనం ఎంతోమంది సహాయ సహకారాల వల్ల రూపుదిద్దుకున్నదే కానీ, కేవలం నా కృషివల్ల కాదు అన్న ఎరుక కలిగి కృతజ్ఞతతో జీవించడం.ఎన్ని గొప్పపనులు చేసినా.. దైవం (ప్రకృతి) ప్రసాదించిన విశిష్ఠతతో తాను నిర్వహించిన ధర్మంగానే భావిస్తూ.. సామాన్యులతో తాదాత్మ్యత వదులుకోకుండా ఉండటం.

**సామాజిక స్థాయిలో..**

పంచభూతాలు మానవ సృష్టికాదు కాబట్టి.. ఏ వ్యక్తులకూ వాటిపై సొంత ఆస్తిగా వాడుకునే హక్కు ఉండని వ్యవస్థను ఏర్పాటు చేసుకునే నిష్ఠ కలిగి ఉండటం. ఏ సమాజాలకు సాంస్కృతికమైన ఏ విశిష్టతలు ఉన్నా మౌలిక స్థాయిలో అహింస, ఆత్మీయత అందరికీ ఉండి తీరవలసిందన్న స్పృహ కలిగి ఉండటం. ఎవరి మత విశ్వాసాలూ, దైవాలూ, ఆచారాలూ, లోకాలూ వారికున్నా %ూ% అందరి 'మౌలిక చైతన్యం' ఒక్కటే అన్న స్పృహతో పరస్పర నిర్ద్వేషంతో, ఆదరణతో జీవించాలన్న నిశ్చయబలం.

## మళ్లీ 30 విమానాలకు బాంబు బెదిరింపు ఇండిగో విమానాలు మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లింపు..!



విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. ఇటీవల వరుసగా విమానాల్లో బాంబు ఉందంటూ ఫోన్లు, సోషల్ మీడియా పోస్టుల్లో పేర్కొనడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. తాజాగా దేశీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులకు దాదాపు 30కిపైగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సోమవారం రాత్రి నుంచి 30కిపై బెదిరింపులు వచ్చాయని అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపుల నేపథ్యంలో జెడ్డాకు వెళ్లాల్సిన మూడు ఇండిగో విమానాలను సౌదీ అరేబియా, ఖతార్ విమానాశ్రయాలకు మళ్లించారు. ఇండిగో, విస్తారా, ఎయిర్ ఇండియా విమానాలకు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. గతవారం రోజుల్లో భారతీయ విమానయాన సంస్థలు నిర్వహిస్తున్న 120కిపైగా విమానాలకు బెదిరింపులు వచ్చాయి. పది ఇండిగో విమానాలకు హెచ్చరికలు అందినట్లు ఎయిర్‌లైన్ ప్రతినిధి ఒకరు మంగళశారం తెలిపారు. బెంగళూరు %–% జెడ్డా (6%జు% 77) విమానం దోహాకు, కోజికోడ్ %–% జెడ్డా (6%జు% 65) విమానం రియాద్, ఢిల్లీ %–% జెడ్డా విమానం (6%జు% 63) మదీనాకు మళ్లించారు. ఈ మూడు విమానాలను మిడిల్ ఈస్ట్ దేశాలకు మళ్లించారు. వీటితో పాటు ఢిల్లీ %–% దమ్మాం, ఇస్తాంబుల్ %–% ముంబయి, ఇస్తాంబుల్ %–% ఢిల్లీ, మంగళూరు %–% ముంబయి, అహ్మదాబాద్ %–% జెడ్డా, హైదరాబాద్ %–% జెడ్డా, లక్నో నుంచి పుణే విమానాలకు బెదిరింపులు వచ్చాయని ప్రతినిధి పేర్కొన్నారు. బెదిరింపుల నేపథ్యంలో ప్రోటోకాల్ మేరకు సంబంధిత అధికారులు అప్రమత్తమయ్యారని ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. విస్తారా ప్రతినిధి మాట్లాడుతూ సోమవారం పలు విమానాలకు సోషల్ మీడియాలో భద్రతా బెదిరింపులు వచ్చాయని చెప్పారు. ఆయా బాంబు బెదిరింపుల్లో ఎలాంటి వాస్తవం లేదని తేలింది. వరుసగా బెదిరింపుల నేపథ్యంలో అటు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ఇటు వియానయాన సంస్థలకు సైతం పెద్ద తలనొప్పిగా మారింది. బెదిరింపులను తీవ్రంగా పరిగణించనున్నట్లు పౌర విమానయానశాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులను నో ఫ్లై జాబితాలో చేర్చనున్నారు. విమానాలను పేల్చివేస్తామని బెదిరించే వారిని కఠినంగా శిక్షించేలా ఎయిర్‌క్రాఫ్ట్ సెక్యూరిటీ రూల్స్‌లో మార్పులు చేసేందుకు సైతం యోచిస్తున్నారు.

# ఇదేం మాయరోగమో?!



వదలని జలుబు.. ఆగని దగ్గు.. తగ్గని నొప్పులు

జలుబు, దగ్గు, ఒంటి నొప్పులుప్రస్తుతం ఎవరిని పలకరించినా ఇదే చెబుతున్నారు. మొన్నటి వరకు అంటే వానలు కురవడం, వాతావరణ మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరం వచ్చాయనుకున్నారు. వానలు తగ్గినా, మందులు వాడినా పట్టిన జలుబు వదలడం లేదు. వచ్చిన దగ్గు పోవడం లేదు. చాలామంది ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో సతమత మవుతున్నారు. 'ఇదేం మాయ రోగమో' అని ఉసూరుమంటున్నారు. ఏమైందో అర్థం కాక జనాలు దవాఖానలకు క్యూ కడుతున్నారు.అయితే ప్రస్తుతం వైరల్ ఫీవర్లు వస్తున్నప్పటికీ అవి ఏ రకమైన వైరస్‌లు? ఎందుకు దీర్ఘకాలంగా పట్టి పీడిస్తున్నాయి? వీటికి ఎలాంటి చికిత్స అవసరం? తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. ఇటీవల ఏ నలుగురిని పలకరించినా ఒకరో ఇద్దరో జ్వర బాధితులమని చెబుతున్నారు. జ్వరం తగ్గినా కీళ్ల నొప్పులతో సతమతమవుతూనే ఉన్నారు. ఎన్ని మందులు వాడినా ఆ పూట కొంత ఉపశమనం కలుగుతోంది. ఆ తర్వాతి రోజు పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందని వాపోతున్నారు. వర్షకాలంలో ఇలా సీజనల్ వ్యాధులు రావడం సాధారణమే. అందులో ముఖ్యంగా ఇన్‌ఫ్లుయెంజా (జలుబు, దగ్గు, జ్వరం) దోమల కారణంగా డెంగి, చికున్ గున్యా, మలేరియా వంటి విషజ్వరాలు రావడం కూడా సర్వసాధారణమే. కానీ, ఈ సీజన్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా జ్వరాలు వారాల తరబడి బాధపెడుతున్నాయి. కొందరు జ్వరంతో ఇబ్బందిపడుతుంటే మరికొందరు నెలల పాటు జలుబు, దగ్గు, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులతో సతమతమవుతున్నారు. వర్షకాలం, చలికాలంలో సీజనల్ వ్యాధులు రావడం సహజం. అయితే సీజన్‌లో ఎక్కువగా ఇన్‌ఫ్లుయెంజా వైరస్ ప్రభావం చూపుతుంది. ఇందులో చాలారకాల వైరస్‌లు ఉంటాయి. ప్రస్తుతం ఇన్‌ఫ్లుయెంజా–ఎ, రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్‌లు విజృంభిస్తున్నాయి. అత్యధిక మంది రోగులు ఈ వైరస్‌ల బారిన పడుతున్నారు. ముఖ్యంగా రెస్పిరేటరి సిన్సిషియల్ వైరస్ వల్ల రెండు మూడు వారాల పాటు జలుబు, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలతో బాధపడుతుంటారు. ఇవి తీవ్రమై ఎక్కువ రోజులు పీడించినట్లయితే.. డెంగీ వంటి విషజ్వరాలు సోకాయని రోగులు భయపడుతున్నారు. ఈ లక్షణాలు ఉన్నప్పుడు సొంత వైద్యం తీసుకోకుండా వైద్యులను సంప్రదించడం మంచిది. వైద్యుల సూచన మేరకే మందులు వాడాలి.

**మ్యుటేషన్‌ల వల్లే ఎక్కువ రోజులు..**

వైరస్‌లు రూపాంతరం చెంది, కొత్త మ్యుటేషన్‌లు ఏర్పడటం వల్ల వ్యాధి లక్షణాలు ఎక్కువ కాలం రోగులను పీడిస్తున్నాయి. వైరస్‌లలోని జన్యువులలో మ్యుటేషన్లు జరగడం వల్ల వైరస్‌లు రూపాంతరం చెందుతాయి. కొన్ని మ్యుటేషన్ల వల్ల ఆ వైరస్‌లు బలహీన పడతాయి. వీటి వ్యాప్తి అధికంగా ఉన్నా.. రోగులపై ఎక్కువగా ప్రభావం చూపదు. కొన్ని మ్యుటేషన్‌ల వల్ల వైరస్‌లు బలపడతాయి. వీటి వ్యాప్తి తక్కువగా ఉన్నా రోగ తీవ్రత మాత్రం అధికంగా ఉంటుంది. కోవిడ్ 19 నాటి పరిస్థితులను పరిశీలిస్తే ఇది అర్థమవుతుంది. కరోనా ఫస్ట్‌వేవ్ కంటే సెంకడ్ వేవ్‌లో వచ్చిన మ్యుటేషన్స్ వల్ల వైరస్ బలపడింది. ఫలితంగా వైరస్ వ్యాప్తి తక్కువగా ఉన్నప్పటికీ ఎక్కువ మంది దాని బారినపడ్డారు. అదే థర్డ్‌వేవ్‌లో ఒమిక్రాన్ వేరియంట్‌లో కోవిడ్ మొదటి, రెండో వేవ్ కన్నా వైరస్ వ్యాప్తి అధికంగా ఉంది. కానీ, ప్రభావ తీవ్రత తక్కువగా కనిపించింది. దానివల్ల రోగులు దవాఖానలో చేరాల్సిన అవసరం లేకుండానే కోలుకున్నారు. చాలామందికి వైరస్ సోకినట్లు కూడా తెలియదు. వాళ్లలో ఆ వైరస్ అసింప్టమ్యాటిక్‌గా (లక్షణాలు బయటపడకుండా) వచ్చిపోయింది. ఇలాంటి మ్యుటేషన్స్ వల్ల ఏర్పడిన ఇన్‌ఫ్లుయెంజా–ఎ, రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్‌లు కొంత బలపడతాయి కూడా. ఇలాంటి మ్యుటేషన్ల వల్ల ఏర్పడ్డ వైరస్‌లు తీవ్రమైన ప్రభావాన్ని కలిగి ఉంటాయి. ఇవి సోకితే జలుబు, దగ్గు, జ్వరం, ఒంటి నొప్పులు తీవ్రంగా ఉంటాయి. అంతే కాకుండా ఎక్కువ రోజులు పీడిస్తాయి.

**స్వైన్‌ఫ్లూతో సమానం**

ఇన్‌ఫ్లుయెంజా–ఎ అనేది ఒక రకంగా చెప్పాలంటే స్వైన్‌ఫ్లూ వైరస్. దీని వ్యాప్తి రేటు అధికంగా ఉంటుంది. ఇది ఒకరి నుంచి మరొక్కరికి చాలా వేగంగా విస్తరిస్తుంది. ఇన్‌ఫెక్టెడ్ రోగి తుమ్మినప్పుడు గానీ, దగ్గినప్పుడు గానీ ఆ వ్యక్తి నోటి తుంపర్ల నుంచి వచ్చే వైరస్ ఎక్కువ దూరం వ్యాప్తి చెందుతుంది. దీంతో ఒకరి నుంచి మరొకరికి సులభంగా వైరస్ వ్యాప్తి చెందుతుంది. వర్షకాలంలో వాతావరణం తేమగా ఉండటం వల్ల ఈ వైరల్ ఇన్‌ఫెక్షన్లు గాలి ద్వారా ఎక్కువ దూరం వ్యాప్తి చెందే అవకాశం ఉంది. దీంతో ఒక ఇంట్లో వైరల్ జ్వరాలు వచ్చాయంటే వెంట వెంటనే పొరుగిళ్లలోని



వారికి కూడా సోకుతాయి. ఇన్‌ఫ్లుయెంజా ప్రభావం వానాకాలంలో అధికంగా ఉంటుంది. ఈ వైరస్ సోకితే గతంలో మందులు వాడితే రెండు మూడు రోజుల్లోనే ఉపశమనం కలిగేది. కానీ, ఈ వైరస్‌లో వచ్చిన మ్యుటేషన్‌ల కారణంగా మందులు వాడినా మూడు నాలుగు వారాలపాటు లక్షణాలు తగ్గడం లేదు.

**రెండోసారి దాడి..**

వైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు రోగిలో ఉన్న ఇమ్యూనిటీ తగ్గిపోయి బ్యాక్టీరియా బారిన పడుతున్నారు. ఈ విధంగా వైరల్ ఇన్‌ఫెక్షన్ల వల్ల రోగనిరోధక శక్తి తగ్గి, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్స్‌కు గురికావడాన్ని సెకండరీ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్స్ అంటారు. దీనివల్ల రోగి ఎక్కువ రోజుల పాటు జలుబు, దగ్గు, నీరసం తదితర సమస్యలకు గురవుతాడు. షుగర్, బీపీ, ఆస్తమా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులపై ఈ వైరస్‌లు, సెకండరీ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు తీవ్రంగా ప్రభావం చూపుతాయి. సాధారణ రోగుల కంటే వీరు కొంత ఎక్కువ కాలం వ్యాధికి గురయ్యే అవకాశాలుంటాయి.


**నిర్ధారణ పద్ధతులు**

సాధ్యమైనంత వరకు అనుభవజ్ఞులైన వైద్యులు రోగిలో ఉన్న లక్షణాల ఆధారంగా వ్యాధి లేదా వైరస్‌ను అంచనా వేస్తారు. కచ్చితంగా తెలుసుకోవాలంటే బ్లడ్ కల్చర్ టెస్ట్, యూరిన్ కల్చర్ పరీక్షలు జరిపి వచ్చిన వైరస్‌తో పాటు బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లను కూడా నిర్ధారించవచ్చు.

**అందుబాటులో ఉన్న చికిత్స**

సాధారణంగా వైరల్ ఇన్‌ఫెక్షన్లకు యాంటి బయాటిక్ మందులు వాడనవసరం లేదు. కొన్ని సందర్భాలలో మాత్రమే వీటిని వాడాలి. వైరల్ ఫీవర్ వచ్చిన తర్వాత సెంకడరీ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ బారిన పడే ప్రమాం ఉంది. దీని బారినపడితే వైద్యుల సూచనలతో యాంటి బయాటిక్ మందులను నిర్ణీత మోతాదులో, నిర్దేశిత కాలం వాడాలి. ఎలా పడితే అలా, ఏవి పడితే అవి వాడితే ఆరోగ్యానికి హానికరం. కొన్ని సందర్భాలలో తీవ్రమైన దగ్గు, ఊపిరితిత్తుల్లో గాలి మార్గాలు మూసుకుపోయినప్పుడు తేలికపాటి స్టిరాయిడ్స్ వాడాల్సి వస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలం పాటు తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో బాధపడితే పెయిన్ కిల్లర్స్ సైతం తీసుకోవాల్సి వస్తుంది. అయితే ఈ మందులన్నీ అనుభవజ్ఞులైన వైద్యుల సూచన మేరకే వాడాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ సొంతంగా యాంటి బయోటిక్ మందులు వాడకూడదు.

# దత్తుడిమాటే.. మాబాట..



సనాతన ఆధ్యాత్మిక ప్రవాహంలో అవధూత సంప్రదాయం నిరంతర స్రవంతి. ఆ సజీవ జలధారకు పరమశివుడు జన్మస్థలమైతే.. త్రిమూర్తి అంశతో జన్మించిన దత్తాత్రేయుడు సంగమ క్షేత్రం. దత్త సంప్రదాయాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్న సిద్ధ పురుషులు అవధూత దత్తపీఠం వ్యవస్థాపకులు గణపతి సచ్చిదానంద స్వామివారు. సమాజం మారాలి. తన ఇల్లూ, ఒళ్లూ దగ్గరికి వచ్చేసరికి అందరూ అప్రమత్తతగా ఉంటారు. జాగ్రత్తగా చూసుకొంటూ ఉంటున్నారు కదా! అలాగే సంఘమనే ఇల్లు మనది అని ప్రతిఒక్కరూ అనుకోవాలి. అప్పుడే రోగాలు రావు. సమస్యలు రావు. దుర్మార్గులు దాడి చెయ్యటానికి అవకాశం ఉండదు. క్రమక్రమంగా 'నాది' అనేది విడిచి 'మనది' అనేది పెంచుకోవాలి. ఆయన పలుకు మధురం. ఆయన గానం అమృతం. కఠోపనిషత్తును కూడా సులభంగా అర్థమయ్యేలా అనుగ్రహిస్తారు. కఠిన పరిస్థితుల్లో ఉన్న భక్తులకు ఔదుంబర వృక్షమై నీడనిస్తారు. అవధూత సంప్రదాయానికి ఆలవాలం స్వామి హృదయం. అంతుబట్టని దత్త తత్త్వానికి భాష్యం వారి వదనం. దత్త మార్గాన్ని ఉపదేశిస్తూ%ూ% సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ.. ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తూ.. స్వామి సేవతోపాటు సమాజ అభ్యున్నతికీ దశాబ్దాలుగా తన తపస్సును ధారపోస్తున్నారు. అవధూత దత్తపీఠం ద్వారా భారతావనిలో మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా దేశదేశాల్లో భారతీయ ఆధ్యాత్మిక గరిమను చాటిచెబుతున్న మహనీయులు స్వామివారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌కు విచ్చేసిన గణపతి సచ్చిదానంద స్వామితో 'చింతన' ప్రత్యేక సంభాషణ నమస్కారం స్వామీజీ! సనాతన ధర్మం పరిరక్షణకు అవధూత దత్తపీఠం దశాబ్దాలుగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నది! ప్రస్తుతం పీఠం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న ధార్మిక ప్రచార విశేషాలను మాతో పంచుకోగలరు! సనాతన ధర్మం పరిరక్షణకు అవధూత దత్తపీఠం అహరహం కృషి చేస్తూ వస్తున్నది. ఆ సమయానికి, ఆ సందర్భానికి తగినట్లుగా, దత్తుడు నడిపించినట్లుగా మేము నడుస్తూ ఉంటాం. పీఠంలోనూ, మా పీఠశాఖలలోనూ శాస్త్ర ప్రకారంగా నిరంతరం క్రతువులు జరుగుతూ ఉంటాయి. లోక కల్యాణార్థమై ఆయా కాలాలలో చేయవలసిన పూజలు, హోమాలు, వ్రతాలు విధిగా జరుగుతూ ఉంటాయి. విదేశాల్లోనూ దత్తపీఠం ఎన్నో ఆలయాలను నిర్మించింది! ధార్మిక ప్రచారం నిర్వహిస్తున్నది! గతంతో పోలిస్తే ఇప్పుడు విదేశాల్లో మన ధర్మం పట్ల ఎలాంటి వైఖరి ఉందని గమనించారు? మన హిందూ సంప్రదాయం పట్ల శ్రద్ధ పెరిగింది. మన ధర్మం పట్ల భయం, భక్తి పెరిగాయి. పైకి పాశ్చాత్యపు పోకడలు ప్రదర్శిస్తూ ఉన్నా ఇంటా, బయటా కూడా దేవుడికి దండం పెడుతూనే ఉన్నారు. అందుకే అక్కడ ఉన్న అన్ని ధార్మిక సంస్థలలోని భక్తులు ఆధ్యాత్మికరంగంలో అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. ఎవరూ సాధించలేని రికార్డ్‌లు నెలకొల్పుతున్నారు. ఆధ్యాత్మిక పురోగతి కనిపిస్తున్నందుకు చాలా సంతోషం. ఆధ్యాత్మిక సేవతోపాటు సామాజిక సేవలకూ దత్తపీఠం కృషి చేస్తున్నది. సేవాపథంలో మీరు అమలు చేస్తున్న ప్రణాళికల వివరాలు.. మాది దత్త సంప్రదాయం. దత్తుడు చెప్పినట్టుగా మేము నడుస్తూ ఉంటాం. దత్తుడు 'ఈ సత్కార్యాన్ని ఇప్పుడు చెయ్యి' అని ఆజ్ఞాపిస్తాడు. వెంటనే దానిని మేము ఆచరిస్తాం. అంతేకానీ ముందుగా నిర్ణయించి పెట్టుకొని అమలు చేయడం, అనుకూలంగా లేకపోవటంతో అమలు చేయకపోడం అనేవి ఉండవు. పీఠ పర్యవేక్షణలో అన్నదానం, విద్యాదానం, వృద్ధుల కోసం 'అమ్మ ఒడి', 'వాగ్దేవి' పేరుతో మూగ, చెవుడు సమస్యలు ఉన్న పిల్లలకు తగిన పాఠశాల, ఇంకా వృద్ధాశ్రమాలు, గోసేవ వంటి సేవలు కొనసాగుతున్నాయి. ఆధ్యాత్మికతను, అధునాతన విజ్ఞానాన్ని ఎలా సమన్వయం చేసి చూడాలి? అసలు ఈ సమన్వయం అనేది సమంజసమైనదేనా? సమంజసమైనదే! ఈనాటి భౌతికశాస్త్రం అణుఖండాల చలనాన్ని గురించి పరిశీలించి, పరిశోధించి నోబెల్ బహుమతులు సాధించి.. చివరికి మన సిద్ధాంతంలోకే చేరుతున్నది. ఇది మన కంటికి కనిపిస్తూనే ఉంది. సంతోషం. నిన్నటి దాకా జడమనుకొన్నది ఇవాళ విజ్ఞానశాస్త్రం ప్రకారంగా కూడా చేతనమే అవుతున్నది. ఉపనిషత్తులలో 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఈ ప్రపంచమంతా బ్రహ్మపదార్థమే అని పేర్కొని ఉంది. అంటే చైతన్యమే అని నిశ్చయంగా ఘోషించింది. పూర్వం కార్తవీర్యుడు ద్వైతంలో కొట్టుమిట్టాడుతూ ఉండేవాడు. సందేహాలతో సతమతమవుతూ ఉండేవాడు. ఒకనాడు అతను దత్తస్వామిని ఆశ్రయిస్తే ఆయన యోగోపదేశం చేసి శక్తి పాతం చేశాడు. అప్పుడు అతను ఈ శాస్త్రవేత్తల లాగా సాధన చేసి, సత్యాన్ని తెలుసుకొన్నాడు. ఆ సందర్భంలో 'దేశే కాలే పదార్థే వా చిదాత్మైకో విభాతి మే చిదానందో మహాత్మేశ పదార్థాలన్యోన విద్యతే?' అని కార్తవీర్యుడు పేర్కొన్నాడు. అంటే, 'నాకంతా చిదానందమే కనిపిస్తున్నది. ప్రతివస్తువులోనూ చిదానందమే గోచరమవుతున్నది. చైతన్యం కంటే వేరే వస్తువు లేనే లేదు' అని చెప్పాడు. ఇలా అధ్యాత్మికతతో విజ్ఞానాన్ని సమన్వయం చేసుకొని చూస్తే సత్ఫలాలు దక్కి లోకానికి మేలు కలు గుతుంది. సమన్వయం లేకుండా సాధన చేస్తే దుష్ఫలాలు సంభవించి కీడు జరుగుతుంది. ఇటీవల కొన్ని పుణ్యక్షేత్రాలలో జరిగిన సంఘటనలను ఉదహరిస్తూ, ఇలా జరుగుతుంటే మీ దేవుడు ఏం చేస్తున్నాడంటూ కొంతమంది విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ అంశాన్ని ఎలా చూడాలి? ఇటువంటి సందర్భాల్లో భగవంతుడు ఎందుకు నిదర్శనాలు చూపడం లేదు? దేవుడు ఎంతో దయగలవాడు. భూమాత లాగా ఎంత క్షమిస్తాడో ప్రళయం వచ్చినప్పుడు అంతగా కంపించి కోపిస్తాడు. మేడ కట్టటానికి (మంచికి) చాలా కష్టపడాలి కానీ, కూల్చటానికి (కీడుకు) ఎంత సేపు? తప్పు చేయగానే వెంటనే శిక్ష పడిపోవాలి అనేది మన సిద్ధాంతం కాదు. మన ధర్మం అసలే కాదు. పగవాడికి కూడా అన్నం పెట్టి పంపిస్తుంది మన ధర్మం. వాడు మంచి వాడిగా మారటానికి చాలా అవకాశాలు ఇస్తుంది. ఇక పాపం పండినప్పుడు, ఒక్కసారిగా ఉప్పెన వచ్చి పూర్తిగా తుడిచిపెట్టినట్లుగా, దేవుడు కలియుగంలోని దుష్టుల అంతు చూస్తాడు. అయితే దుష్టులు అవహేళన చేస్తున్నారని సత్కార్యాలు ఆపకూడదు. చీమలు కలిసి ఉంటే ఏనుగును బంధించేస్తాయి. అలాగే కలిసికట్టుగా ఉంటే దుష్టులేమీ చెయ్యలేరు. విడిగా ఉంటేనే వారికి అవకాశం దొరుకుతుంది. ఎప్పటికప్పుడు ఇలాంటి ప్రశ్నలే తలెత్తుతూ ఉంటాయి. ప్రయత్నం చేయకుండా, దేవుడేమీ చేయడం లేదు, నిదర్శనాలు చూపటం లేదనడం ఎంతవరకు సబబు? సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు%ూ% ఇవన్నీ ఇప్పటి తరం నుంచి దాదాపుగా దూరమైంది. ఇలాగైతే, కొంతకాలానికి మన సంస్కృతి పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉంది కదా! ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుటుంబం ఎలాంటి ఆధ్యాత్మిక విధానాన్ని అనుసరించాలి? మన గీతను మార్చే గీతాచార్యుడు చెప్పిన గీతలోని మాటే అందరికీ శిరోధార్యం. 'తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే' అంటే శాస్త్రమే మనకు ప్రమాణం. శాస్త్రం చెప్పినట్లుగా ఆచరిస్తే మన ఆధ్యాత్మికతకు ఎలాంటి లోటు రాదు. మన జీవనశైలి అస్తవ్యస్తం కాదు. 'చక్కగా చేతులు కాళ్లు, కడుక్కోవాలి' అని మన శాస్త్రం ఆనాడే చెప్పింది. కానీ మనం 'ఆc పాటించకపోతే ఏమౌతుంది లే' అని మరిచిపోతే కరోనా వచ్చి గుర్తు చేసి, లోకానికే శుచి, శుభ్రత నేర్పింది. ఇంకా ఎన్నో పాఠాలు నేర్పింది. కాబట్టి మన శాస్త్రం చెప్పింది చెప్పినట్లుగా చేస్తే మన సంస్కృతి బాగుంటుంది. సంప్రదాయాలు బాగుంటాయి. ఆచారాలు బాగుంటాయి. కుటుంబం బాగుంటుంది. దైవం మంత్రాధీనం అనీ, మంత్రం శబ్దం, స్వర ప్రధానమని అంటారు. అయితే, ఆధునిక విద్యకు అలవాటుపడిన నేటి తరం అలాంటి కష్టతరమైన మంత్రాలు పఠించే, స్తోత్రపాఠాలు చేసే అవకాశం ఉండదు! స్వరయుక్తంగా మంత్రపఠనం చేయలేని వాళ్లు ఆధ్యాత్మిక సాధనలో ఎలాంటి మార్గాన్ని అనుసరించాలి! పూర్వం మరా అనే పదాన్ని పలికి మహర్షి అయిన మహనీయుడు ఉన్నాడు కదా! అందుచేత నామస్మరణ మార్గాన్ని అనుసరిస్తే మంచిది. దక్షిణాదిన, ఉత్తరాదిన గల దాసులు, సంతులు, సత్పురుషులు అందరూ కూడా నామసంకీర్తన మార్గాన్నే అనుసరించి తరించారు. మా మార్గం కూడా ఇదే! ఇదే అన్నిటికీ పునాది. మంత్రోపాసనకు ఇదే మొదటి మెట్టు. భగవన్నామస్మరణ చేస్తే ఏకాగ్రత, జ్ఞాపకశక్తీ రెండూ పెరుగుతాయి. వయస్సు కూడా సహకరిస్తుంది. స్వధర్మమే అన్ని విధాలా శ్రేష్ఠమని గీతాచార్యుని ఉవాచ. అయితే ఆధునిక జీవనంలో ఒక మనిషి తన స్వధర్మాన్ని ఎలా గుర్తించాలి? తన చక్కని ప్రవర్తన వల్ల ఇతరులు కూడా తనలాగానే జీవించాలి. తన లాగానే ఇతరులు కూడా సంతోషంగా ఉంటూ అభివృద్ధి చెందటానికి వీలు కల్పించాలి. దేవతలను తృప్తి పరుస్తూ, దేవతల వల్ల తాను కూడా సంతృప్తి పొందుతూ ఉండాలి. ఇటువంటి ప్రవర్తననే తన స్వధర్మమని మనిషి గుర్తించాలి. 'తపస్సు, శౌచం, దయ, సత్యం' అనే వాటిని పట్టుకొని ధర్మాన్ని అనుసరించాలి. తపస్సుతో గర్వం తొలగిపోతుంది. శుచిగా ఉండటంతో దుస్సాంగత్యం తప్పుతుంది. దయ కలిగి ఉండటంతో మదం తగ్గుతుంది. సత్యంగా ఉండటంతో అసత్యం తొలగిపోతుంది. మంత్రోపదేశ గురువు లక్షణాలు ఎలా ఉండాలి? ఆయన అనుగ్రహం పొందాలంటే భక్తుడు పాటించాల్సిన నియమాలేంటి? గురువు సాధన దశను దాటి మంత్రసిద్ధుడు, యోగసిద్ధుడై ఉండాలి. అటువంటి గురువు అనుగ్రహం పొందటానికి భక్తుడు దృఢమైన నియమనిష్ఠలు కలిగి ఉండాలి. శుచి శుభ్రతలు పాటించాలి. భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలి. గురు ముఖతః మంత్రోపదేశం పొందే అదృష్టం అందరికీ దక్కకపోవచ్చు. అలాంటి వ్యక్తులు ఏదైనా మంత్రం సాధన చేయాలంటే ఏ పద్ధతిని పాటించాలి?

'భజగోవిందం భజగోవిందం' భగవన్నామాన్ని జపించాలి.

సాధకులకు సైతం మనసు స్థిమితంగా ఉండదు కదా! మంత్రం జపం చేస్తున్నా, మరేదైనా పారాయణం చేస్తున్నా మనసు పరిపరివిధాల ఆలోచనల్లోకి వెళ్లిపోతుంటుంది కదా! అలా మనసును కట్టడి చేయలేనప్పుడు ఆ మంత్రానుష్ఠాన ఫలితం దక్కకుండా పోతుందా? ఎందుకు దక్కదు. ఫలితం దక్కుతుంది. ఈ పరిస్థితి గొప్ప గొప్ప మహర్షులకే సంభవించి, వారి మనస్సు జారిపోయింది. అప్పుడు వారు ఆ సమయాలలో ఏం చేశారు? కిందకి జారిపోయారా? లేదు. మళ్లీ ప్రయత్నించి సాధన చేశారు. తపస్సిద్ధిని పొందారు. అందుచేత మహర్షుల లాగా విడవక ప్రయత్నిస్తూ ఉండటమే అందుకు తగిన ఉపాయం. గంగలో మునకేయడం ద్వారా పాపాలు పోతాయనీ, కార్తిక మాసంలో దీపారాధన చేస్తే దోషాలు తొలగిపోతాయనీ చాలామంది చెబుతున్నారు! చాలామంది గంగలో మునకేసి.. తమ పాపాలన్నీ కడిగేసుకోవచ్చు అనే భావనకు వస్తున్నారు! శాస్త్రం సూచించిన ఇలాంటి పరిహారాల్లో అంతరార్థం తెలియజేయండి? సందేహస్పర్శ ఉండకూడదు. ఉంటే ఫలితం దక్కదు. కనుక సందేహం లేకుండా భక్తి విశ్వాసాలతో గంగాస్నానం చేస్తే పాపాలు పోతాయి. ఆ పాపాలను గంగామాత తీసుకొంటుంది. ఇది సత్యం. ఇందుకు ఎన్నో పురాణగాథలు నిదర్శనాలుగా ఉన్నాయి. కనుక శాస్త్రం 'చిత్తశుద్ధే ప్రధానమ'ని ఘోషించింది. అన్ని ధర్మాలను పరిత్యజించి తననే శరణు వేడమని శ్రీకృష్ణ పరమాత్మ గీతలో ఉద్బోధించారు. అయితే, అన్ని ధర్మాలను త్యజించడం అంటే ఏమిటి? దీనిని ఎలా అర్థం చేసుకోవాలో తెలుపగలరు? ఇది గీతాచార్యుడు చేసిన బోధ కదా! అందుచేత ఆచార్యుడు మొదటగా ఏ మాటలు బోధించిన తరువాత ఈ మాట బోధించాడు అనేది గుర్తు పెట్టుకోవాలి. కానీ, ఈ చివరి మాటొక్కటే పట్టుకొని పాటిస్తే అధోగతి పాలు కావటం జరుగుతుంది. 'సర్వధర్మాన్' అన్న చోట ధర్మాధర్మాలను రెంటినీ కూడా స్వీకరించాలి అనే విషయం జ్ఞాపకం ఉంచుకోవాలి. ఆచార్యుడు మొదటగా కర్మ చెయ్యమన్నాడు. తరువాత ఆయన రెండోసారి ఫలాన్ని విడిచి పురుషార్థంపై ఆధారపడి కర్మ చెయ్యమన్నాడు. ఆ తరువాత మూడోసారి ఆ పురుషార్థాన్ని కూడా విడిచిపెట్టి నన్ను శరణు పొందు అన్నాడు. నేననే భేదభావం లేని ఏకస్వరూప పరమాత్మను శరణుపొందు అన్నాడు. ఇదీ అన్ని ధర్మాలను విడిచిపెట్టు అన్న మాటకు అర్థం. ఈ సోపానాలు పట్టించుకోకుండా చివరిది మాత్రమే పాటిస్తాను అంటే పతనం కావటం జరుగుతుంది. దీనిని ఇలాగే చక్కగా అర్థం చేసుకోవాలి. ఉద్యోగం, వ్యాపారం ఇలా దైనందిన జీవితంలో చిక్కుకుపోయిన మనిషి నిషిద్ధ ఆహార విహారాదులకు పాల్పడుతూ ఉన్నాడు! ఇలాంటి వ్యక్తులు మన పెద్దలు సూచించిన సనాతన జీవన విధానాన్ని ఎలా అనుసరించాలి? వారికి ప్రత్యామ్నాయం ఏమిటి? ముఖ ప్రక్షాళనము, శరీరాన్ని పరిశుభ్రం చేసుకోవటం అనేవి కూడా దైనందిన జీవితమే కదా! మరి ఇదీ తప్పనిదే గా! మరి ఇక్కడ నియమమెందుకు? అక్కడ నియమభంగం ఎందుకు? ఈ రెండిటికీ మధ్య గల అడ్డం ఏమిటి? అంటే లాభం. లాభం కోసం (స్వార్థం కోసం) దిగజారితే వ్యక్తిత్వమే దిగజారిపోతుంది. లేకపోతే గొప్పగా ఉంటుంది.

# సరికొత్త మారుతి డిజైర్

ప్రారంభ ధర రూ.6.79 లక్షలు




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ సరికొత్త మాడల్‌ను దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. కాంప్యాక్ట్ సెడాన్ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా నయా డిజైర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు రూ.6.79 లక్షలు మొదలుకొని రూ.10.14 లక్షల గరిష్ఠ స్థాయిలో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. నాలుగో జనరేషన్‌గా విడుదల చేసిన ఈ కారు నాలుగు రకాల్లో లభించనున్నది. 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ మాడల్ మాన్యువల్ గేర్‌బాక్స్ కారు 24.79 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనుండగా, ఏఎంటీ బాక్స్ మాడల్ 25.71 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. అలాగే త్వరలో అందుబాటులోకి రానున్న సీఎన్‌జీ మాడల్ కిలోకు 33.73 కిలోమీటర్లు మైలేజీ ఇవ్వనున్నది. టిగోర్, అమేజ్, హ్యుందాయ్ ఔరాలకు పోటీగా సంస్థ ఈ వాహనాన్ని విడుదల చేసింది. ఈ సందర్భంగా మారుతి సుజుకీ ఇండియా ఎండీ, సీఈవో హిసాషీ టకేచి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత పెంచాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ డిజైర్ కార్లు 30 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈ నయా మాడల్‌ను కొనుగోలుదారుల అభిరుచికి తగ్గట్టుగా తీర్చిదిద్దడానికి రూ.1,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు.

# రూపాయికి ట్రంప్ సెగ




కరెన్సీ విలువ 8-10 శాతం తగ్గొచ్చని

ఎస్బీఐ అంచనా ఇప్పటికే జీవనకాల

కనిష్ఠానికి క్షీణించిన రుపీ

డాలర్‌తో పోల్చితే మారకపు రేటు 84.38 వద్దకు పతనం

ఫారెక్స్ మార్కెట్‌లో వరుసగా నీరసిస్తున్న భారతీయ కరెన్సీ

వచ్చే నాలుగేండ్లలో రూపాయి మారకం విలువ 8-10 శాతం పడిపోవచ్చని ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ అంచనా వేస్తున్నది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నేపథ్యంలో తాజాగా ఎస్బీఐ ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో ట్రంప్ హయాంలో డాలర్‌తో పోల్చితే రుపీ మారకపు రేటు మరో రూ.10దాకా క్షీణించవచ్చని అభిప్రాయపడటం గమనార్హం. '2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలు: భారత్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ 2.0 ప్రభావమెంత?' అన్న శీర్షికతో ఈ రిపోర్టు వచ్చింది.

**మిశ్రమ ఫలితాలు...**

ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠమెక్కితే భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఉండవచ్చని ఎస్బీఐ విశ్లేషిస్తున్నది. ముందుగా దేశానికి ఎదురయ్యే సవాళ్ల విషయానికొస్తే.. అమెరికాకు భారత్ నుంచి వెళ్లే ఎగుమతులపై టారీఫ్‌లు పెరగవచ్చని, హెచ్-1బీ వీసాలపై కొత్తగా ఆంక్షలు రావచ్చని, ఫారెక్స్ మార్కెట్‌లో ఒడిదొడుకులకు ఆస్కారం ఉండొచ్చని అంటున్నది. ఈ క్రమంలోనే డాలర్ విలువ మరింత బలోపేతమై రూపాయి మారకం విలువ పతనం కావచ్చని అంచనా వేస్తున్నది. ఇందులో భాగంగానే 8-10 శాతం మేర రుపీ నష్టపోవచ్చని హెచ్చరిస్తున్నది. అయితే భారతీయ తయారీ రంగానికి ప్రోత్సాహకాలు లభించవచ్చని, కొత్త మార్కెట్లకు ఎగుమతులు విస్తరించే వీలుందని, ఆర్థిక స్వావలంబన పెరగవచ్చని కూడా చెప్తున్నది.

**తొలిసారీ అంతే..**

అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ఎన్నికైనప్పుడూ రూపాయి విలువ దారుణంగా దెబ్బతిన్నదని ఎస్బీఐ ఈ సందర్భంగా గుర్తుచేసింది. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌కు ముందు అధికారంలో ఉన్న ట్రంప్ హయాం లో డాలర్‌తో రుపీ మారకపు రేటు 11 శాతం పతనమైందని చెప్పింది. అయితే జో బైడెన్ హయాంలో కంటే ఇది తక్కువేనని కూడా పేర్కొన్నది. హెచ్-1బీ వీసాల నిబంధనల్ని కఠినతరం చేస్తే ఐటీ, దాని అనుబంధ రంగాల సంస్థలపై ఖర్చుల భారం పెరుగుతుందని కూడా చెప్తున్నది. దీనివల్ల అమెరికా కార్యకలాపాల కోసం ఇక్కడివారిని ఉద్యోగాల్లోకి తీసుకోలేకపోవచ్చని, దేశీయ నియామకాలపై ఇది ప్రభావం చూపవచ్చని కూడా విశ్లేషించింది.

**ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఒక పైస దిగజారి సోమవారం మునుపెన్నడూ లేనివిధంగా 84.38 వద్దకు పడిపోయింది. దీంతో డాలర్ ఇండెక్స్‌లో భారతీయ కరెన్సీ మెరుగుపడుతున్నా, దేశీయ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు తగ్గుతున్నా.. రుపీ ఇంకా ఒత్తిడిలోనే ఉందని తాజా సరళిని ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. మరోవైపు పరిస్థితులు ఇలాగే ఉంటే దేశీయ దిగుమతులు భారమవుతాయని, ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరిగి ప్రెటో ఉత్పత్తుల రేట్లు ఎగిసిపడుతాయన్న ఆందోళనలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇదే జరిగితే ద్రవ్యోల్బణం ఇంకా భగ్గుమంటుందని, రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల కోతలు మరింత ఆలస్యం కావచ్చన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. దాంతో అన్ని రంగాల్లో వృద్ధిరేటు మందగిస్తుందన్న భయాలు కనిపిస్తున్నాయి.

# ఎయిర్‌ఇండియాలో విస్తారా విలీనం సింగపూర్‌కు చివరి సర్వీసు




గత పదేండ్లుగా దేశీయంగా విమాన సేవలు అందించిన విస్తారా ఎయిర్‌లైన్స్ ఇక కాలగర్భంలో కలిసిపోతున్నది. సంస్థ మంగళవారం నుంచి టాటా గ్రూపునకు చెందిన ఎయిర్ ఇండియాలో విలీనం కానుండటమే ఇందుకు కారణం. దీంతో సోమవారం కంపెనీ దేశీయంగా ముంబై నుంచి ఢిల్లీకి, అలాగే అంతర్జాతీయ రూట్‌లో ఢిల్లీ నుంచి సింగపూర్‌ల మధ్య నడుపుతున్న సర్వీసులు చివరివి కానున్నాయి. భారత్‌లో విమాన సేవలు అందించాలనే ఉద్దేశంతో జనవరి 9, 2015న ఢిల్లీ నుంచి ముంబైకి తన తొలి సర్వీసును ప్రారంభించింది. చివరి సర్వీసు కూడా ఇదే రూట్‌లో నడవనుండటం విశేషం. సోమవారం రాత్రి 10.50 గంటలకు ముంబైలో బయలుదేరనున్న యూకే 986 సర్వీసు ఢిల్లీకి 11.50 గంటలకు చేరుకోనున్నది. అలాగే ఢిల్లీ నుంచి సింగపూర్‌కు రాత్రి 11.45 గంటలకు బయలుదేరి వెళ్లనున్నది. టాటా గ్రూపు, సింగపూర్ ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా విస్తారా ఎయిర్‌లైన్స్‌ను గతంలో ఏర్పాటు చేశాయి. గత రెండు నెలల్లో ఎయిర్ ఇండియాలో విలీనమైన రెండో సంస్థ విస్తారా కావడం విశేషం. గత నెలలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌ను విలీనం చేసుకున్నది.

# అంబానీ ఇల్లు యాంటిలియాను మించిన భారీ, లగ్జరీ భవనం..! ఎవరిది, ఎక్కడ ఉందో తెలుసా





గత కొంతకాలంగా పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. అక్కడి ప్రజలు ఆహారం కోసం పడరానిపాట్లు పడుతున్నారు. కానీ, పాకిస్తాన్‌లోని అన్ని ప్రాంతాలు ఒకేలా లేవు. ఇక్కడ కూడా వారి రాజరిక జీవనశైలికి ప్రసిద్ధి చెందిన కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. భారతదేశంలో అత్యంత ఖరీదైన ఇల్లు ముఖేష్ అంబానీకి చెందినది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ నివాసం ముంబైలోని యాంటిలియా ఆకాశహర్మ్యం దేశంలోనే అత్యంత ఖరీదైన ఇల్లు. ఈ 27 అంతస్తుల భవనం ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటి. ఈ ఇంటి నిర్మాణం 2010 సంవత్సరంలో పూర్తయింది. ఈ ఇంటి పేరు యాంటిలియా. దీని ధర దాదాపు రూ.15,000 కోట్లు. భవనం ఎత్తు 173 మీటర్లు (568 అడుగులు), 6,070 చదరపు మీటర్ల (65,340 చదరపు అడుగులు)వైశాల్యంలో విస్తరించి ఉంది. అయితే, ఇంత ఖరీదైన భవనాన్ని మించిన మరో భారీ నివాసం కూడా ఉంది. ఈ ఇంటి ధర ఎంతో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మి, ఒళ్లంతా గింగిరాలు తిరగాల్సిందే..! అలాంటి ఇల్లు ఎవరిది..? ఎక్కడ ఉంది..? పూర్తి వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. అక్కడి ప్రజలు ఆహారం కోసం పడరానిపాట్లు పడుతున్నారు. కానీ, పాకిస్తాన్‌లోని అన్ని ప్రాంతాలు ఒకేలా లేవు. ఇక్కడ కూడా వారి రాజరిక జీవనశైలికి ప్రసిద్ధి చెందిన కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. గుల్బర్గ్ పాకిస్తాన్‌లోని అటువంటి ప్రాంతం..! గుల్బర్గా విలాసవంతమైన విల్లాలు, భవనాలకు ప్రసిద్ధి చెందింది. దేశంలోని రాజకీయ నాయకులు, సినీ నటులు, వ్యాపారవేత్తలు ఎక్కువ మంది ఇక్కడే నివసిస్తుంటారు. పాకిస్థాన్‌లోని అత్యంత ఖరీదైన ఇల్లు కూడా ఇక్కడే ఉంది. గుల్బర్గ్ పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని అత్యంత అద్భుతమైన ప్రాంతాలలో ఒకటి. ఈ ప్రాంతమంతా గొప్పగొప్ప భారీ భవనాలు, ఖరీదైన గృహాల సముదాయాలతో ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ క్రమంలోనే ఇటీవల ఇక్కడ మరో భారీ, ఖరీదైన ఇల్లు నిర్మించబడింది. ఇది పాకిస్తాన్‌లోనే అత్యంత ఖరీదైన ఇల్లుగా రికార్డు సృష్టించింది.

**పాకిస్థాన్‌లో అత్యంత ఖరీదైన ఇల్లు..**

పాకిస్థాన్‌లోని అత్యంత ఖరీదైన ఇంటి పేరు రాయల్ ప్యాలెస్. ఇది గుల్బర్గ్ సమీపంలో నిర్మించిన భారీ భవనం. ఇందులో స్విమ్మింగ్ పూల్, గ్యారేజ్, థియేటర్, జిమ్ వంటి గొప్ప సౌకర్యాలను కలిగి ఉంది. ఇందులో 10 భారీ బెడ్‌రూమ్‌లు, 9 బాత్‌రూమ్‌లు ఉన్నాయి. చూస్తే ఇది ఖచ్చితంగా ఇల్లు కాదు ప్యాలెస్ అని చెబుతారు. చూసేందుకు ఈ ఇల్లు విలాసవంతమైన హొటల్‌లా కనిపిస్తుంది. ఈ ఇంటి బయట ఓపెన్ ప్లేస్ కూడా చాలా ఉంది. ఇక్కడ చెట్లు, మొక్కలు గార్డెన్ ఏరియా కూడా చాలా పెద్దది. అమెరికా నుంచి తెచ్చిన ఎత్తైన చెట్లు, అలంకార లైట్ పోల్స్ మొరాకో నుండి దిగుమతి చేసుకున్నారు. ప్రవేశద్వారం వద్ద థాయిలాండ్-ప్రేరేపిత నీటి ఫౌంటెన్లు ఏర్పాటు చేశారు. ఇంత విలాసవంతమైన ఇంటి ధర మాత్రం %ూఖ=% 125 కోట్లుగా సమాచారం. (దీని ధర దాదాపు 39 కోట్ల రూపాయలకు సమానం.) పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ సుమారు 2 మిలియన్ల జనాభాను కలిగి ఉంది. ఇది దేశంలో తొమ్మిదవ అత్యధిక జనాభా కలిగిన నగరంగా నిలిచింది. ఈ నగరం 1960లలో ప్రణాళికాబద్ధంగా నిర్మించబడింది. నేడు ఈ నగరం నివసించడానికి పాకిస్తాన్‌లోని అత్యంత ఖరీదైన నగరాల్లో ఒకటి. అందుకే ఈ ప్రాంతం ధనవంతులదేనని చెబుతుంటారు.

# వన్నె తగ్గిన బంగారం మార్కెట్‌లో క్రమేణా క్షీణిస్తున్న ధరలు

తులం మరో రూ.600 పతనం

హైదరాబాద్‌లో 79వేల దిగువకు

రూ.94వేల వద్ద కిలో వెండి రేటు




గోల్డ్ మార్కెట్ వెలవెలబోతున్నది. దేశీయ విపణిలో 10 రోజుల కిందటిదాకా ఆల్‌టైమ్ హైలను తాకిన బంగారం ధరలు.. ఇప్పుడు దిద్దుబాటుకు గురవుతున్నాయి. రోజుకింత తగ్గుముఖం పడుతున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి రేటు మరో రూ.600 పడిపోయి రూ.79వేల మార్కుకు దిగువన రూ.78,760 వద్ద నిలిచింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా బంగారు ఆభరణాలు) 10 గ్రాములు రూ.550 దిగజారి రూ.72,200 వద్ద స్థిరపడింది. అయితే ఢిల్లీలో 24 క్యారెట్ తులం విలువ రూ.79,550గా ఉన్నది. గతంతో పోల్చితే రూ.450 తగ్గింది. ఇక అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, దేశీయంగా కానరాని డిమాండ్ వల్లే ధరలు తగ్గుతున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ చెప్తున్నది. నిజానికి దీపావళి రోజున ఆల్‌టైమ్ హైని తాకుతూ 24 క్యారెట్ పసిడి ధర తులం రూ.82,400 పలికింది. కానీ ఈ పది రోజు ల్లో రూ.3,000-3,500 మేర దిగొచ్చింది. వెండి ధరలూ నేలచూపుల్నే చూస్తున్నాయి. ఢిల్లీలో కిలో ధర రూ.600 పడిపోయి రూ.94,000కు పరిమితమైంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్సు గోల్డ్ 2,650 డాలర్లుగా ఉన్నది. సిల్వర్ 31.52 డాలర్లుగా నమోదైంది.

**మరింతగా తగ్గుముఖం: ఫెడ్ రిజర్వ్...**

బంగారం, వెండి ధరలు రాబోయే రోజుల్లో మరింతగా తగ్గుముఖం పట్టవచ్చని అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ అంచనా వేస్తున్నది. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో మదుపరులు తమ పెట్టుబడులను బంగారం, వెండి నుంచి తిరిగి ఈక్విటీలు, బాండ్ మార్కెట్ల వైపు మళ్లిస్తున్నారని, అందుకే గోల్డ్, సిల్వర్ మార్కెట్లలో ఈ కరెక్షన్ ఉందని మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. దీంతో ముమ్ముందు ధరల్లో మరింత దిద్దుబాటుకు అవకాశాలూ లేకపోలేదని వారు చెప్తున్నారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలు సైతం మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు.

# ఈ వ్యాపారం చేస్తే లాభాల పంటే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కూడా




లాభదాయకమైన వ్యాపారం కోసం ప్రతి ఒక్కరూ అన్వేషణ చేస్తారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం రావాలని కోరుకొంటారు. దాని కోసం ఏ వ్యాపారం బాగుంటుందో పరిశీలిస్తారు. ఇలాంటి వారికి సోలార్ ప్యానెళ్ల వ్యాపారం చాలా బాగుంటుంది. సోలార్ వినియోగం ఇప్పుడిప్పుడే దేశంలో పెరుగుతోంది. భవిష్యత్తులో విపరీతమైన డిమాండ్ ఏర్పడుతోంది. సోలార్ తో పనిచేసే వివిధ వస్తువులకు ఆదరణ ఎక్కువైంది. సోలార్ ఎనర్జీ కోసం సోలార్ ఫలకాలు అవసరం. వీటిని ఇళ్లపైనా, ఎండ తగిలే ప్రాంతాలలో ఏర్పాటు చేస్తారు. వీటిని విక్రయించడం ద్వారా లాభాలను ఆర్జించవచ్చు. దీనికి ప్రభుత్వ ప్రోత్సాహం కూడా లభిస్తుంది. ఈ వ్యాపారం ఎలా చేయాలి, రుణం పొందే విధానం, రిజిస్ట్రేషన్ చేసుకోవడం తదితర వివరాలను తెలుసుకుందాం. సోలార్ ప్యానెళ్ల వ్యాపారంలోకి వచ్చే ముందు దానికి సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకోవాలి. పెట్టుబడి, ముడి పదార్థాలు, మార్కెటింగ్, విక్రయం, వాటిని ఏర్పాటు చేయడంపై అవగాహన పెంచుకోవాలి. ముఖ్యంగా ఎంత డబ్బు పెట్టుబడి పెట్టాలో తెలుసుకోవాలి. అలాగే ఎక్కడ వ్యాపారం నిర్వహించాలో నిర్ణయించుకోవడం చాలా ముఖ్యం. సోలార్ ప్యానెళ్లను విక్రయించేవారు ముందుగా కంపెనీలా నమోదు చేసుకోవాలి. అప్పుడే మీరు చట్టబద్ధంగా వ్యాపారం చేయగలుగుతారు. కంపెనీల చట్టం 2013 ప్రకారం.. యాజమాన్యం, ఎల్‌ఎల్పీ, భాగస్వామ్యం, ఏకైక ప్రైవేటు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. పన్ను ప్రయోజనాల కోసం యజమాని గుర్తింపు సంఖ్య (ఈఐఎన్) పొందాలి. ఏదైనా స్థలంలో దుకాణం లేదా కంపెనీ తెరవడానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. వీటితో పాటు వ్యాపార బీమాను కూడా తీసుకోవాలి. సోలార్ ప్యానెళ్ల వ్యాపారం కోసం దాదాపు రూ.40 లక్షల వరకూ రుణం తీసుకోవచ్చు. వివిధ బ్యాంకులు, ఫైనాన్సియల్ సంస్థలు వీటిని అందజేస్తాయి. వడ్డీరేటు కూడా 8 నుంచి 14 శాతం మధ్యలో ఉంటుంది. ప్రతినెలా ఈఎంఐల రూపంలో చాలా సులభంగా చెల్లించవచ్చు. దాదాపు 60 నెలల పాటు కాల వ్యవధి కూడా ఉంటుంది. సోలార్ ప్యానెళ్ల వ్యాపారం చేయాలనుకునేవారికి ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకంతో ఎంతో ప్రయోజనం కలుగుతుంది. దీని కింద సోలార్ ప్యానెళ్ల ఖర్చులో దాదాపు 40 శాతం సబ్సిడీ లభిస్తుంది. సుమారు 1.50 లక్షలకు మూడు కిలోవాట్ల సబ్సిడీని పొందుతారు. దాదాపు రూ.70 వేల వరకూ తగ్గింపు రూపంలో ప్రయోజనం కలుగుతుంది. రుణం తీసుకునేందుకు ఈ పత్రాలు చాలా అవసరం. జీఎస్టీ నమోదు, కంపెనీ లేదా ఎల్‌ఎల్పీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కంపెనీ పాన్, బ్యాంకు ఖాతా సంఖ్య, సేల్స్ ట్యాక్స్, టిన్ నంబర్, ప్రారంభ ధ్రువీకరణ పత్రం, ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ (ఏవోఏ), మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ (ఎంవోఏ), షాప్, ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం లైసెన్సు దగ్గర ఉంచుకోవాలి.

# నీతా అంబానీ వద్ద ఈ 5 అత్యంత ఖరీదైన వస్తువులు ఏంటో తెలుసా? ధర తెలిస్తే షాకవుతారు!



దేశంలోనే అత్యంత సంపన్నుడు ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ గురించి తెలియనివారుండరు. వారి జీవనశైలి, విలాసవంతమైన వస్తువులపై అతనికి చాలా మక్కువ. నీతా అంబానీకి ఇతర ధనవంతులకు అందని అనేక అమూల్యమైన వస్తువులు ఉండడానికి ఇదే కారణం. నీతా త్వరలో తన పుట్టినరోజును జరుపుకోబోతున్నారు. నవంబర్ 11న ఆమెకు 60 ఏళ్లు నిండనున్నాయి. ఈ ప్రత్యేక సందర్భంలో ఆమె 5 అత్యంత ఖరీదైన వస్తువుల గురించి తెలుసుకుందాం. ప్రైవేట్ జెట్ ఎయిర్‌బస్-319: నీతా అంబానీ వద్ద చాలా ఖరీదైన వస్తువులు ఉన్నప్పటికీ, ఆమె తన 44వ పుట్టినరోజున తన భర్త ముఖేష్ అంబానీ గిఫ్ట్‌గా ప్రైవేట్ జెట్ ఎయిర్‌బస్-ఎ 319 అందించారు. ముఖేష్ 2007లో నీతాకు ఈ విలువైన బహుమతిని ఇచ్చాడు. జీక్యూ ప్రకారం ఈ విలాసవంతమైన జెట్ ధర రూ.240 కోట్లుగా చెబుతున్నారు. ఆడి 9 కారు: నీతా అంబానీకి చాలా ఖరీదైన, విలాసవంతమైన కార్లు ఉన్నాయి. అయితే వాటిలో చాలా ప్రత్యేకమైనది ఆమె ఆడి 9 కామెలియన్ కారు. లైఫ్ స్టైల్ ఆసియా ప్రకారం, దాదాపు 600 హార్స్ పవర్ మరియు 4.0 లీటర్ వి8 ఇంజన్ కలిగిన ఈ లిమిటెడ్ ఎడిషన్ కారు ధర రూ.90 కోట్లు. స్పానిష్ డిజైనర్ డేనియల్ గార్సీ ఈ కారును రూపొందించారు. ఈ కారు ప్రత్యేకత ఏమిటంటే, ఇందులో ఎలక్ట్రానిక్ సిస్టమ్ ఉంది, ఇది కేవలం బటన్‌ను నొక్కడం ద్వారా కారు రంగును మారుస్తుంది. మొఘల్ రాజ కవచం: నీతా అంబానీ దగ్గర కోట్ల విలువైన అత్యంత ఖరీదైన, అరుదైన డైమండ్ నెక్లెస్‌లు ఉన్నాయి. అనంత్ రాధిక ప్రీ వెడ్డింగ్ వేడుకలో ఆమె రూ. 400-500 కోట్ల విలువైన ఆకుపచ్చ ఉంగరాన్ని ధరించి కనిపించారు. అంతకుముందు ఆమె 71వ మిస్ వరల్డ్ ఫైనల్‌లో రూ. 200 కోట్ల విలువైన ప్రత్యేకమైన ఆర్మ్‌లెట్‌తో వచ్చారు. నివేదిక ప్రకారం, ఆర్మ్‌లెట్ మొఘల్ కాలం నాటిదని తెలిసింది. డైమండ్ పొదిగిన హ్యాండ్‌బ్యాగ్: నీతా అంబానీ వద్ద ప్రపంచంలోనే అత్యంత అందమైన, ఖరీదైన హ్యాండ్‌బ్యాగ్‌ల సేకరణ కూడా ఉంది. ఇందులో సేల్, గోయార్డ్, లూయిస్ విట్టన్, ప్రాడా, హెర్మేస్, ఫెండి, మల్బరీ జిమ్మీ చూ వంటి ప్రసిద్ధ బ్రాండ్‌లు ఉన్నాయి. అయితే, ఆమె బ్యాగ్‌లలో అందరి దృష్టిని ఆకర్షించింది. హీర్మేస్ హిమాలయా బిర్కిన్ బ్యాగ్. ఈ బ్యాగ్ ధర రూ.2.6 కోట్లు. ఈ హ్యాండ్‌బ్యాగ్‌లో 18 క్యారెట్ల బంగారం, 240 వజ్రాలు పొదిగబడ్డాయి. ఇది కాకుండా, నీతా అంబానీ మరొక బ్యాగ్ కారణంగా వార్తల్లో నిలిచారు. ఇది హెర్మేస్ కెల్లీ బ్రాండ్ పర్స్. దీని ధర రూ.88 లక్షలకు పైగానే ఉంటుందని సమాచారం. కస్టమ్ మేడ్ చీరలు: నీతా అంబానీ తన వార్డ్‌రోబ్ సేకరణ కోసం ఎప్పుడూ వార్తల్లో ఉంటారు. ఇందులో కొన్ని అత్యంత విలువైన దుస్తులున్నాయి. సంప్రదాయ దుస్తులంటే ఆమెకు చాలా ఇష్టం. ముఖ్యంగా ప్రత్యేక సందర్భాలలో చీరల పట్ల ఆమెకున్న ప్రేమ తరచుగా కనిపిస్తుంది. అనంత్ పెళ్లిలో ఆమె బంగారు చీరతో అందరి దృష్టిని ఆకర్షించగా, అంతకుముందు ఆహ్వానంలో ఆమె ధరించిన ప్రత్యేకమైన చీర వార్తల్లో నిలిచింది. మీడియా నివేదికల ప్రకారం, ఆ ఈవెంట్‌లో, నీతా అంబానీ చెన్నై సిల్క్స్ డైరెక్టర్ శివలింగం డిజైన్ చేసిన చీరను ధరించారు. దీని ధర రూ. 40 లక్షలు. ఈ చీరలో అత్యంత ప్రత్యేకత ఏమిటంటే, దాని బ్లౌజ్‌పై శ్రీకృష్ణుడి బొమ్మ చేతితో ఎంబ్రాయిడరీ చేయించారు.

